నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
సోమవారం 23-02-2026 పేజీలు: 19




# రెడ్డిపల్లిలో సర్కార్ భూమి కబ్జా!

6వ పేజీలో






## హిందూ మతాన్ని కించపరిచే విధంగా జగన్ వ్యవహారం గర్హనీయం

: పల్లా

2వ పేజీలో




➪ జగన్‌కు హిందూమతంపై గౌరవమే లేదు ➪ పరకామణి నుంచి కల్తీ నెయ్యి దాకా... ➪ తిరుమల పవిత్రతను దెబ్బతీసిన జగన్ పాలన ➪ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ➪ దేవదేవుడినే రాజకీయాలకు వాడుకున్న నీచ ధోరణి ➪ కల్తీ ప్రసాదం నుంచి దేవాలయాల దోపిడీ దాకా ➪ 300కి పైగా దేవాలయాలపై దాడులు ➪ ఒక్కసారైనా ఖండించారా? ➪ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

## సరుకు రవాణాలో చరిత్ర సృష్టించిన విశాఖపోర్ట్

- గత రికార్డులను అధిగమించిన ప్రస్తుత విజయం
- 327 రోజుల్లోనే 80 ఎంఎంటీ మైలురాయి...
- 90 ఎంఎంటీ లక్ష్యంపై దృష్టి
- వృద్ధి వెనుక వ్యూహాత్మక దృష్టి



2 లో

## కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

2వ పేజీలో



## బ్రిటీష్ సైన్యాన్ని ముచ్చెమటలు పట్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

: అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

2వ పేజీలో



# సరుకు రవాణాలో చరిత్ర సృష్టించిన విశాఖపోర్ట్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రధాన పోర్టులలో ఒకటైన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సరుకు రవాణాలో మరోసారి చరిత్ర సృష్టించింది. 2025--26 ఆర్థిక సంవత్సరంలో కేవలం 327 రోజుల్లోనే 80.00 మిలియన్ మెట్రిక్ టన్నుల (80,082,108 ఎంఎంటీ) సరుకు రవాణాను నిర్వహించి సరికొత్త రికార్డును నెలకొల్పింది. పోర్ట్ 92 ఏళ్ల చరిత్రలో అతి తక్కువ సమయంలో 80 ఎంఎంటీ లక్ష్యాన్ని చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. పోర్ట్ ఛైర్‌పర్సన్ ఎం . అంగముత్తు సమర్థవంతమైన నాయకత్వం, వ్యూహాత్మక నిర్ణయాలు, సాంకేతికత వినియోగం, మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలు ఈ ఘనత సాధనలో కీలకపాత్ర పోషించాయని అధికారులు పేర్కొన్నారు. సరుకు రవాణా వేగవంతం, నౌకల టర్న్‌రౌండ్ టైమ్ తగ్గింపు, డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థలు, భాగస్వామ్య సంస్థల సమన్వయం వంటి చర్యలు పోర్ట్ పనితీరును మరింత మెరుగుపరిచాయి.

### - గత రికార్డులను అధిగమించిన ప్రస్తుత విజయం

ఇంతకుముందు 2024--25 ఆర్థిక సంవత్సరంలో మార్చి 23, 2025 నాటికి 357 రోజుల్లో 80.11 ఎంఎంటీ సరుకు రవాణా నమోదు కాగా, 2023--24 ఆర్థిక సంవత్సరంలో మార్చి 27, 2024 నాటికి 362 రోజుల్లో 80.02 ఎంఎంటీ సాధించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దాదాపు ఒక నెల ముందుగానే 80 ఎంఎంటీ మైలురాయిని చేరుకోవడం విశాఖ పోర్ట్ సామర్థ్యాన్ని మరోసారి రుజువు చేసింది.

### - వృద్ధి వెనుక వ్యూహాత్మక దృష్టి

పోర్ట్ ఛైర్‌పర్సన్ ఎం. అంగముత్తు 90 ఎంఎంటీ లక్ష్య సాధన దిశగా అధికారులను నిరంతరం ప్రోత్సహిస్తూ స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నారు. కొత్త సరుకు ఒప్పందాలు, పారిశ్రామిక సంస్థలతో సమన్వయరైల్వే మరియు రోడ్డు కనెక్టివిటీ మెరుగుదల, మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ సదుపాయాల అభివృద్ధి వంటి చర్యలు సరుకు రవాణా పెరుగుదలకు దోహదపడ్డాయి. పోర్ట్‌లో బల్క్ కార్గో, ఇనుము ఖనిజాలు, బొగ్గు, ఎరువులు, చమురు ఉత్పత్తులు మరియు కంటైనర్ సరుకు రవాణా స్థిరంగా పెరుగుతున్నాయి. ఈ వృద్ధి ప్రాంతీయ పరిశ్రమల అభివృద్ధికి, ఉపాధి అవకాశాల విస్తరణకు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన మద్దతు అందిస్తోంది.

### - సమన్వయం, సమర్థతే విజయ రహస్యం

ఈ రికార్డు సాధన వెనుక పోర్ట్ అధికారుల సమిష్టి కృషి, కార్మికుల అంకితభావం, స్టేక్‌హోల్డర్ల సహకారం ప్రధాన కారణమని ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. సరుకు నిర్వహణలో పారదర్శకత, సమర్థవంతమైన నిర్వహణ, వేగవంతమైన సేవలు పోర్ట్‌పై వినియోగదారుల విశ్వాసాన్ని పెంచుతున్నాయి.

### - 90 ఎంఎంటీ లక్ష్యంపై ధీమా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 90 ఎంఎంటీ లక్ష్యాన్ని తప్పకుండా చేరుకుంటామని ఛైర్‌పర్సన్ ధీమా వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగితే విశాఖ పోర్ట్ దేశంలోనే అగ్రగామి పోర్టులలో ఒకటిగా మరింత స్థానం సంపాదించుకోగలదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. విశాఖ పోర్ట్ సాధించిన ఈ సరికొత్త రికార్డు రాష్ట్రానికి గర్వకారణంగా మారింది. సమర్థవంతమైన ప్రణాళిక, కృషి, సాంకేతికత వినియోగం కలిస్తే అసాధ్యం ఏదీ కాదని ఈ విజయం మరోసారి నిరూపించింది.

# ఆర్థిక కష్టాల్లో కుంగిన వ్యక్తికి ఆత్మహత్య ప్రయత్నం

### - అడ్డుకున్న కంచరపాలెం పోలీసులు



**విశాఖ క్రైం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా కుంగిపోయి ఆత్మహత్యకు సిద్ధమైన ఓ వ్యక్తి ప్రాణాలు, విశాఖ నగర పోలీసుల వేగవంతమైన చర్యలతో సురక్షితంగా నిలిచాయి. ఒక్క ఫోన్ కాల్‌తో ప్రారంభమైన ఈ రక్షణ చర్య, క్షణాల వ్యవధిలో విజయవంతమైంది. సదరు వ్యక్తి తన ఆత్మహత్య నిర్ణయాన్ని స్నేహితుడికి ఫోన్ ద్వారా తెలియజేయడంతో, ఆ స్నేహితుడు వెంటనే నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సంప్రదించి సహాయం కోరారు. పరిస్థితి తీవ్రతను గ్రహించిన కమిషనర్ వెంటనే సాంకేతిక విభాగానికి ఫోన్ స్థానం గుర్తించాలని ఆదేశించారు. టెక్నికల్ సిబ్బంది వేగంగా స్పందించి ఆ వ్యక్తి ఉన్న ప్రదేశాన్ని గుర్తించగా, సమాచారం కంచరపాలెం పోలీస్ స్టేషన్‌కు తెలియజేసారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సకాలంలో వ్యక్తిని గుర్తించి ప్రాణాపాయం నుంచి రక్షించారు. అనంతరం అతనికి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సమయస్ఫూర్తి, సమన్వయం, సాంకేతిక నైపుణ్యం కలిసివచ్చిన ఈ చర్యపై కమిషనర్ స్పందిస్తూ ప్రాణరక్షణలో భాగమైన సిబ్బందిని అభినందించారు. సమస్యలు ఎంతటి క్లిష్టమైనవైనా ఆత్మహత్యలాంటి నిర్ణయాలకు దూరంగా ఉండాలని, చట్టబద్ధమైన మార్గాల్లో సహాయం పొందాలని సూచించారు. గమనిక: మానసిక ఒత్తిడి లేదా ఆర్థిక ఇబ్బందులు ఎదురైతే నమ్మకమైన వ్యక్తులతో మాట్లాడటం, అవసరమైతే నిపుణుల సహాయం పొందడం ముఖ్యమని కౌన్సెలింగ్ ఇచ్చారు.

# లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న

### - పాట్నా హైకోర్టు న్యాయమూర్తి దంపతులు



**సింహాచలం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** సింహాచల పుణ్యక్షేత్రంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని ఆదివారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి. అనుపమ చక్రవర్తి తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి దంపతులకు కార్యనిర్వహణాధికారి జె వెంకట్రావు వారి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, ఆలయ ప్రధాన అర్చకులు నాదస్వర వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రోటోకాల్ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలోని అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని దర్శించుకుని, ఆపై గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈఓ న్యాయమూర్తి దంపతులను స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు. అనంతరం స్వామి వారి జ్ఞాపిక, చిత్రపటం మరియు ప్రసాదాలను వారికి అందజేసి ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ మతాన్ని కించపరిచే విధంగా జగన్ వ్యవహారం గర్హనీయం: పల్లా

**విశాఖసిటీ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** హిందూ మతం, హిందూ దేవుళ్లపై నమ్మకం లేని వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్ . జగన్మోహన్ రెడ్డి హిందూ మతాన్ని కించపరిచే విధంగా వ్యవహరించడం గర్హనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఖండించారు. ఆదివారం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల ఇలవేలుపు అయిన వెంకటేశ్వర స్వామి పేరుతో రాజకీయాలు చేయడం క్షమార్హం కాదన్నారు. చెప్పులు వేసుకుని స్వామివారి చిత్రపటాలతో శాసన మండలిలో ఆందోళనలు చేయడం రాష్ట్ర ప్రజలంతా చూశారని పేర్కొన్నారు. అనంతరం స్వామి ఫొటోలను చెల్లాచెదురుగా పడవేయడం హిందూ మతాన్ని అవమానించడమేనని ఆయన విమర్శించారు. స్వామివారి నిధులను చిత్తూరు మున్సిపాలిటీ పేరిట మళ్లించారని, వీఐపీ టికెట్లను అడ్డగోలుగా అమ్ముకున్నారని ఆరోపించారు. తలనీలాల కాంట్రాక్టులో రూ.2 కోట్ల కమీషన్ కోసం అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. అన్యమతస్తులు దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉన్నప్పటికీ జగన్ ఎప్పుడూ ఆ నియమాన్ని పాటించలేదని ఆరోపించారు. ఆయన హయాంలో సుమారు 300 దేవాలయాలపై దాడులు జరిగాయని, శ్రీ రామ దేవాలయం రామతీర్థం లో విగ్రహ ధ్వంసం జరిగినా స్పందించలేదని విమర్శించారు. విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం మాట్లాడుతూ అన్ని మతాలను సమాన గౌరవంతో చూడాలని అన్నారు. స్వామిని అవమానించే వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇవ్వడం తగదన్నారు. కల్తీ నెయ్యి అంశాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ విధానాల వల్లే వైసీపీ ఎమ్మెల్యేల సంఖ్య తగ్గిందని వ్యాఖ్యానించారు. ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాలకు ప్రోత్సాహం లభించిందని ఆరోపించారు. బీజేపీ నాయకులు కూడా ఈ సందర్భంగా స్పందిస్తూ హిందువుల మనోభావాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలని సూచించారు. జగన్ తన విధానాలు మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురవుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ మీడియా కోఆర్డినేటర్ భైరెడ్డి పోతన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జరుగుతాయని, రెవెన్యూ అధికారులతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరవుతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. అలాగే 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలు, మీకోసంఆఖ.ఎ.యజా.వ్రజ.అఆ వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇప్పటివరకు ఆయా శాఖలకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలపై సమీక్ష ఉంటుందని, సంబంధిత నివేదికలతో అధికారులు నిర్ణీత సమయానికి రావాలని ప్రకటన ద్వారా ఆదేశించారు.

## బ్రిటిష్ సైన్యాన్ని ముచ్చెమటలు పట్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** బ్రిటిష్ సైన్యాన్ని ముచ్చెమటలు పట్టించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179 వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఘనంగా నివాళులర్పించారు.

# రౌడీషీటర్లు కు సీపీ వార్నింగ్...!

**- హద్దు మీరితే అరదండలు తప్పవు - శాంతిభద్రతల పరిరక్షణపై నగర పోలీసుల ఉక్కుపాదం - చట్టవిరుద్ధ చర్యలకు సున్నా సహనం - రౌడీషీటర్లపై నిరంతర నిఘా - పీడీ యాక్ట్ అమలుకు సిద్ధం - హద్దు మీరితే జైలు తప్పదు - ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం..**





**విశాఖ ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో శాంతి భద్రతలను భంగం కలిగించే అంశాలపై ఎలాంటి సహనం చూపబోమని విశాఖ పోలీసులు మరోసారి స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై కఠిన నిఘా కొనసాగిస్తూ, ప్రజల భద్రతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి, ఆదేశాల మేరకు,ఆదివారం నగర పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ సందర్భంగా సంబంధిత అధికారులు రౌడీషీటర్లకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజాశాంతికి విఘాతం కలిగించే ఎటువంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనరాదని, చట్టాన్ని అతిక్రమించే చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని స్పష్టంగా తెలిపారు. సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.సత్ప్రవర్తనతో జీవిస్తూ,చట్టానికి లోబడి వ్యవహరిస్తేనే భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే మాత్రం కఠిన చర్యలు తప్పవని అధికారులు తేల్చిచెప్పారు. నగరంలో ఏ మూలనైనా శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా హద్దులు దాటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే, కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించడమే కాకుండా, అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరించారు. రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగుతుందని, వారి కదలికలన్నింటినీ పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుందని తెలిపారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖ ఏమాత్రం రాజీ పడబోదని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే తమ ప్రధాన బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు. కౌన్సిలింగ్ కార్యక్రమం ద్వారా రౌడీషీటర్లలో మార్పు రావాలని, సమాజానికి మేలు చేసే దిశగా వారు నడవాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని కాపాడుతూ, నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే లక్ష్యంగా పోలీసులు తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, విశాఖను సురక్షిత నగరంగా నిలబెట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని ఈ కౌన్సిలింగ్ రౌడీ షీటర్ల కు ప్రతి విషయాన్ని తెలియజేసి వార్నింగ్ ఇచ్చారు.

# పోర్ట్ లో ఉత్సాహంగా ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పోర్ట్ ఆధ్వర్యంలో "ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్"కార్యక్రమం లో భాగంగా "సండే ఆన్ సైకిల్స్" ను పోర్ట్ స్టేడియంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్ మరియు సక్రియ జీవనశైలిని ప్రోత్సహించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది. "ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్" డిసెంబర్ 2024లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రతి వారం సైక్లింగ్ కార్యక్రమాల ద్వారా ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు సుస్థిరతపై అవగాహన కల్పించే సామూహిక ఉద్యమంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో వీపీఏ ఉద్యోగులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐక్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యవంతమైన భారత నిర్మాణం పట్ల వారి అంకితభావాన్ని ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.

# మల్టీ క్రాఫ్ట్ ను ప్రారంభించిన ఒమ్మి



**ఆరిలోవ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ శ్రీ పోలమాంబ ఆలయం ఎదురుగా మల్టీ క్రాఫ్ట్ పేరుతో అందరికీ అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా శుభకార్యములకు, పండుగలకు, నూతన గృహ ఇంటీరియల్ డెకరేషన్స్, పెయింటింగ్స్, సీసీ కెమెరాలు అన్ని విధాలుగా ఉపయోగపడే మల్టీ క్రాఫ్ట్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, 9వ వార్డు టిడిపి ఇన్చార్జ్ బుడుమూరి గోవింద్ పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత తలపెట్టిన మంచి పనిని అందరూ ప్రోత్సహిస్తూ అభివృద్ధి తో ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఒమ్మి పోలరావు, స్థానిక టిడిపి లీడర్ ఒమ్మిరాజు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# విశాఖలో అద్భుతంగా హ్యాపీ సండే

**- మునిసిపల్ శాఖ ఆదేశాలతో హ్యాపీ సండే కార్యక్రమాలు**

**- జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**





**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మునిసిపల్ పరిపాలన ఔ పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాలు, మార్గదర్శకాలతో విశాఖ నగరంలో అన్ని జోన్ల పరిధిలో "హ్యాపీ సండే" కార్యక్రమాలు ఆదివారం జీవీఎంసీ అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో అద్భుతంగా నిర్వహించారు , హ్యాపీ సండే కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా ప్రజలు ,నివాసిత సంక్షేమ సంఘాలు, విద్యార్థిని విద్యార్థులు ,సీనియర్ సిటిజనులు, ప్రజాప్రతినిధులు పాల్గొని హ్యాపీ సండే కార్యక్రమాన్ని జయప్రదం చేశారని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పౌరుల శ్రేయస్సు, పొరుగు బంధాలను బలోపేతం చేయడం, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం మరియు ప్రజా స్థలాల సానుకూల వినియోగాన్ని పెంపొందించుట దృష్ట్యా ప్రభుత్వం "హ్యాపీ సండే" అనే స్వచ్ఛంద, సమాజ ఆధ్వర్యంలో నడిచే పట్టణ భాగస్వామ్య ఉద్యమాన్ని రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థల్లో అమలు చేయుటకు ప్రతినెల రెండు ,నాలుగు ఆదివారాల్లో ప్రజలు, నివాసిత సంక్షేమ సంఘాలు ,విద్యార్థిని విద్యార్థులు, సామాజిక సంఘాలు, సీనియర్ సిటిజన్ లు , మహిళలను భాగస్వామ్యం చేస్తూ యోగ , ధ్యానం, వ్యాయామాలు,సామూహిక నడక,జాగింగ్,సైక్లింగ్ ,ఫిట్నెస్ ,సృజనాత్మక క్లాసులు ,వినోదాత్మక క్రీడలు ,ఆటలు, పాటలు, సంగీతం, నృత్యాలు, కుటుంబ బంధాలు పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను, మార్గదర్శకాలను విడుదల చేసింది అన్నారు. హ్యాపీ సండే కార్యక్రమాలను జీవీఎంసీ భీమిలి జోన్లో తోటవీధిలో వాలీబాల్, మధురవాడలో యోగ, ఈస్ట్ జోన్లో కరాటే, యోగ, స్వచ్ఛ ప్రతిజ్ఞ, వెస్ట్ జోన్ ఏపీ ఎస్ సి బి కాలనీలో యోగా , సౌత్ జోన్ లో యోగా, పెందుర్తి లో కరాటే, యోగ ,సీనియర్ సిటిజనులతో సమావేశం, గాజువాకలో కరాటే, యోగ, అగనంపూడి లో సాంస్కృతిక కార్యక్రమాలు ,నృత్యాలు అనకాపల్లిలో స్కేటింగ్ , యోగ కార్యక్రమాలు, ఆటలు ,పాటలు, తదితర వినోద కార్యక్రమాలను మహిళలు ,విద్యార్థిని విద్యార్థులు, వృద్ధులు, నివాసిత సంక్షేమ సంఘాలు, స్వయం సహాయక సంఘ సభ్యులు, ఆర్పీలు, సీనియర్ సిటిజెన్లు, కార్పొరేటర్ల భాగస్వామ్యంతో జోనల్ కమిషనర్ల పర్యవేక్షణలో జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు భాగస్వామ్యంతో హ్యాపీ సండే కార్యక్రమాలను నిర్వహించినట్టు కమిషనర్ తెలిపారు. ఈ హ్యాపీ సండే కార్యక్రమాలు అన్ని జోన్లు పరిధిలో గల పార్కులు, కమ్యూనిటీ హాల్లో, బీచ్లో , నిర్వహించడం ద్వారా ఆయా స్థలాల్లో పరిశుభ్రత కాపాడుతూ పరిసరాలను పరిరక్షించుకునేందుకు ఉపయోగపడుతుందని అలాగే పౌరుల మధ్య పరస్పర బంధం ఏర్పడడం, కుటుంబ బంధాలు పెంపొందడం , విద్యార్థిని విద్యార్థులు లో క్రీడలు ఆటలు పాటలు పట్ల ప్రత్యేక దృష్టి సారించడం, ప్రజలు పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధను కనపరచడం వంటి వాటికి హ్యాపీ సండే కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని కమిషనర్ తెలిపారు.

# నేడు జివిఎంసిలో పీజీఆర్ఎస్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, పునర్వ్యవస్థీకరణ చెందిన భీమిలి, మధురవాడ , ఈస్ట్, వెస్ట్, సౌత్ ,నార్త్, పెందుర్తి ,గాజువాక, అగనంపూడి అనకాపల్లి జోన్ల కార్యాలయాల్లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చుని తెలియచేశారు.




## అన్నదాన భవనం నిర్మాణం కొరకు ఐదు లక్షల నూట పదహారు రూపాయలు విరాళం

**- అందజేసిన ఎంవిఆర్**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలోని సత్యనారాయణపురంలో వేంచేసి యున్న కనకదుర్గ అమ్మవారి సన్నిధిలో నూతన అన్నదాన భవన నిర్మాణం కొరకు ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు(ఎం వి ఆర్) చేతుల మీదుగా ఐదు లక్షల నూట పదహారు రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి చేసే ప్రతినిధులు బోయిన రమణాజీ, సత్తిబాబు, త్రినాలు,, ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు లతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, కడిమి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఈ నెల 26 నుంచి సభ్యత్వ నమోదు ప్రక్రియ..

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక జనసేనపార్టీ కార్యాలయంలో తొలి దశ సభ్యత్వలు పార్టీ నాయకులు కార్యకర్తలు, వీరహిళలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చెయ్యాలని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్య నాయకులు తో ఏర్పాటు చేసిన సమావేశంలో రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26వ తారీకు నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని, పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ఎవరైతే ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వం తీసుకుంటారో వారిని "ఉద్యమి"గా, జనసైనికుడికి, పార్టీ నాయకులకు మధ్య సమన్వయకర్తగా, పార్టీ పోరాటానికి మరింత బలాన్ని అందించి, కొత్త రక్తాన్ని పార్టీలోకి తీసుకొచ్చి, సభ్యత్వ నమోదు చేయించే వారిని "సాధక్"గా, జనసేన పార్టీ చేస్తున్న ప్రజా, రాజకీయ పోరాటానికి పరోక్షంగా తమ వంతు సమయాన్ని, ఆర్థిక, సాంకేతిక, సేవా, మేధో సహాయ సహకారాలు అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారిని "ప్రదాత"గా పిలవాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.. గత సభ్యత్వ నమోదులో అత్యధిక సభ్యత్వాలు చేసిన వారి ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ "ఎవరైతే పార్టీలో నాయకుడిగా ఎదగాలనుకుంటున్నారో వారు క్షేత్రస్థాయిలో పని చేసే కార్యకర్త కష్టాన్ని గుర్తించాలి, పార్టీ ఉన్నతి కోసం ఉద్యమి, సాధక్, ప్రదాతగా మారి పనిచేయాలి అప్పుడే వారు పార్టీలో సంపూర్ణ నాయకులుగా ఎదుగుతారు అని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు జనసేన సభ్యత్వం తీసుకుని మరణించిన 20 మందికి ప్రమాద బీమా చెక్కులు 1 కోటి రూపాయలు. అలాగే ఆసుపత్రి ఖర్చులకు 9 మందికి 2,63,000/- రూపాయలు మొత్తం 1,02,63,000/- అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన భీమా అందించడం జరిగింది అన్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గ్రామస్థాయి మండల స్థాయి వార్డు స్థాయి లలో సాధకులను ఎంపిక చేయడం జరిగిందని, వీరందరూ ప్రధానపాత్ర వహించి ఉత్సాహంగా పాల్గొని అతి ఎక్కువ సభ్యత్వ నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలంపేటలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**: పాల్గొన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలంలోని నీలంపేట గ్రామంలో ఆదివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామానికి చేరుకున్న స్పీకర్ గారికి గ్రామ మహిళలు హారతులతో, యువత బాణాసంచా మోతలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత, రాజకీయ జీవితాన్ని ప్రసాదించిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని భావోద్వేగంతో గుర్తు చేసుకున్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే తనను పిలిపించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి, అతి చిన్న వయసులోనే మంత్రిగా అవకాశం కల్పించిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. కేజీ బియ్యం రెండు రూపాయల పథకం, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన స్మరించుకున్నారు. తిరుపతిలో పద్మావతి మహిళా యూనివర్సిటీ స్థాపన ద్వారా మహిళా విద్యకు ఆయన పెద్దపీట వేశారని తెలిపారు. అనంతరం గ్రామ అభివృద్ధిపై స్పందిస్తూ.. గత ఏడాది నీలంపేట అభివృద్ధి కోసం 41 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేశానని, అందులో రోడ్ల పనులు పూర్తయ్యాయని, స్మశాన వాటిక పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఈ ఏడాది మరో 6 రోడ్ల నిర్మాణానికి 30 లక్షల రూపాయలు కేటాయించినట్లు వెల్లడించారు. త్వరలోనే డిగ్రీ కాలేజీ రోడ్డు నుండి ఊరు లోపలకి మిగిలిన రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ టిడిపి నాయకులు బోలెం శ్రీనివాస్, వెంకినాయుడు, జెడ్ పిటిసి రమణమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకట రమణ, శ్రీ రంగస్వామి, బోలెం రాంప్రసాద్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు మరియు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పూడిమడకలో ప్రైవేట్ పాఠశాలపై ఫిర్యాదు

**-ప్లే గ్రౌండ్ పేరుతో వేరే భూమి చూపిస్తున్నారంటూ ఆరోపణలు - విచారణకు ఆదేశాలు - పూడిమడక రవీంద్ర ప్రైవేట్ స్కూల్ ఆటల స్థలం చూశారా**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం పూడిపుడక గ్రామంలో నడుస్తున్న ఒక ప్రైవేట్ పాఠశాలపై తీవ్రమైన ఆరోపణలు వెలువడ్డాయి. పాఠశాలకు తగిన ప్లే గ్రౌండ్ లేకపోయినా, వేరే భూమిని ప్లే గ్రౌండ్గా చూపిస్తూ ప్రభుత్వ గుర్తింపు పొందినట్లు ఫిర్యాదు అందడంతో అధికారులు అప్రమత్తమ య్యారు. పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదులో, రవీంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రైవేట్ పాఠశాల నిబంధనలు పాటించడం లేదని ఫిర్యాదుదారు యెరిపల్లి కాసులు పేర్కొన్నారు. ఫిర్యాదులో ప్రధాన ఆరోపణలు ఫిర్యాదుదారు వెల్లడించిన అంశాలు ఇవీ: అచ్చుతాపురం .పాఠశాలకు స్వంతంగా తగిన స్థలంలో ప్లే గ్రౌండ్ లేకపోవడం, వేరే లేఔట్ భూమిని ప్లే గ్రౌండ్ చూపించడం, విద్యార్థులకు సరిపడా టాయిలెట్లు, వాష్ రూములు లేకపోవడం, అగ్ని మాపక భద్రతా సదుపాయాలు సక్రమంగా లేకపోవడం, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మౌలిక వసతులు అందుబాటులో లేకపోవడం, అధి కారుల కఠిన వైఖరి ఫిర్యాదు అందిన వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం స్పందించింది. మండల విద్యాశాఖ అధికారులతో స్థల పరిశీలన జరిపించి నివేదిక కోరింది. పాఠశాల నిర్వహణపై పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని ఆదేశాలు జార్చేసింది. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు తప్పనిసరిగా:నిర్దిష్ట పరిమాణంలో ప్లే గ్రౌండ్ కలిగి ఉండాలి. బాలురు, బాలికలకు వేర్వేరు మరుగు దొడ్లు ఉండాలని తెలిపారు.

## అక్రమంగా మద్యం రవాణా పై పోలీసులు దాడి

**- ఒక వ్యక్తి, 20 మద్యం బాటిళ్లు స్వాధీనం**

**- సీఐ స్వామినాయుడు**



**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం రవాణా చేసి అమ్మకానికి తీసుకువెళ్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సీఐ ఎ. స్వామినాయుడు ఆదేశాల మేరకు కశింకోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.మనోజ్ కుమార్ సిబ్బంది రామి రెడ్డితో కలిసి గస్తీ నిర్వహిస్తుండగా తాళ్ళపాలెం గ్రామ శివారులో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తెల్లని గోనె సంచి మూటతో కనిపించాడు. పోలీసులు గమనించగానే అతడు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటనే అతడిని పట్టుకొని విచారించగా అతడు కొణతాల కాశీవిశ్వనాథం, వయస్సు 43 సంవత్సరాలు, నివాసం తుమ్మాపాల గ్రామం, అనకాపల్లి మండలం అని తెలిపాడు. ప్రభుత్వ అనుమతులు లేదా లైసెన్స్ లేకుండా మద్యం బాటిళ్లు కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్మేందుకు తీసుకువెళ్తున్నట్లు అంగీకరించాడు. సదరు వ్యక్తి వద్ద ఉన్న తెల్లని గోనె సంచిని పరిశీలించగా, అందులో బెంగుళూరు విస్కీ-- 180 ఎంఎల్ మద్యం బాటిళ్లు 20 లు లభించాయి. వాటి మొత్తం విలువ రూ.1,980/-. ప్రభుత్వ అనుమతులు లేకుండా మద్యం రవాణా చేయడం, అమ్మకం నేరమని తెలియజేసి, నిందితుడిని, మద్యం బాటిళ్లను స్వాధీనపరచుకున్నామన్నారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు సీఐ స్వామినాయుడు తెలిపారు.




# 28న సీఎం పర్యటన

## ఏర్పాట్లు పరిశీలించిన జేసీ సేతుమాధవ్



**చీపురుపల్లి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 28న చీపురుపల్లిలో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా లబ్ధిదారులకు ఫించన్లు పంపిణీ చెయ్యడంతో పాటు ప్రజలతో సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో సీఎం సభా స్థలం, హెలిప్యాడ్ లను జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఆదివారం పరిశీలించారు. 28న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చీపురుపల్లి మండలం పైలపేట గ్రామంలో లబ్దిదారులకు పింఛన్లు అందజేయడానికి వస్తున్న నేపథ్యంలో జేసీ సేతుమాధవన్ అధికారులతో కలిసి సిఎం హెలిప్యాడ్ , సభాస్థలాన్ని పరిశీలించారు. సిఎం రాకకు గ్రామ సమీపంలో ఒక ప్రవైట్ లే అవుట్ స్థలాన్ని అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. సిఎం హెలిప్యాడ్ నుంచి దిగగానే సమీపంలో ఉన్న పైలాపేట గ్రామానికి వెళ్ళడానికి ఉన్న మార్గాన్ని జేసీ సేతు మాధవన్ అధికారులతో కలిసి గ్రామానికి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు అందించే లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ఒకరికొకరు సహకరించుకొని పని చేయాలని ఆదేశించారు. ఆయనతో పాటు చీపురుపల్లి ఆర్డీవో ప్రమీలా గాంధీ, డీడీవో కొత్తకోట హేమసుందరరావు, ట్రాన్స్ కో ఎస్ఈ లక్ష్మణ రావు, ఆర్ అండ్ బీ జిల్లా అధికారులు, పలు ప్రభుత్వ శాఖాధికారులు, తహసీల్దార్ ధర్మరాజు, ఎంపీడీవో ఇప్పలవలస సురేష్, సర్పంచి పనస మణికంఠ, స్థానిక నాయకులు ఉన్నారు.

# వైభవంగా అమ్మవారి జాతర ప్రారంభం






**చీపురుపల్లి ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర కల్పవల్లి చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం తెల్లవారుజాము రెండు గంటల నుంచే భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు నిండి ఆలయ ప్రాంగణం బయట వరకు భక్తులు బారులుతీరారు. భక్తులు పసుపు, కుంకుమలు చెల్లించి పూజలు నిర్వహించి మొక్కలు ముడుపులు చెల్లించారు.

**మజ్జిగ, తాగునీరు సరఫరా, ఉచిత వైద్య సేవలు :** యాత్రకు తరలివచ్చే భక్తులకోసం మజ్జిగ, తాగునీరు అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. భక్తులు వైద్యసేవలు వినియోగించుకున్నారు.





**అమ్మవారిని దర్శించుకున్న ప్రముకులు :** అమ్మవారిని దర్శించుకున్న వారిలో చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు కుటుంబ సభ్యులు, టీడీపీ కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. విజయనగరం ఎంపీ కళిశెట్టి అప్పలనాయుడు కుటుంబసభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు. శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, వారి సతీమణి మాజీ ఎంపీ బొత్స ఝన్సీ లక్ష్మి కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ప్రముఖులకు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎంపీ బెల్లనా చంద్రశేఖర్, ఉపసర్పంచ్ బెల్లాన శ్రీదేవి కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు ?కె.వి. సూర్య నారాయణ, జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంత్, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వల్లిరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు వరహాలు నాయుడులు ఉన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సేతుమధవన్, డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావులు అమ్మవారిని దర్శించుకున్నారు. జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వైసీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# కరిగిపోతున్న తోత్తడం కొండ

## మరి కొన్నాళ్ళు ఇలా సాగితే కొండ ఆనవాళ్లపై అనుమానమే



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** మండలంలోని తొత్తడం గ్రామాన్ని ఆనుకొని ఉన్న కొండ అనధికారిక తవ్వకాలు వలన రోజురోజుకు తరిగిపోతూనే ఉంది. ఎంత చోద్యం జరుగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఈ కొండపై ప్రతిరోజు అనాధికారిక తవ్వకాలను నిర్వహిస్తూ వస్తున్నారు. ఇక్కడ తవ్వకాలు చేపట్టిన రాళ్లను ప్రభుత్వ భవనాలతో పాటు ఇళ్లకు కూడా వినియోగిస్తుంటారు. అలాగని ప్రభుత్వ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా దర్జాగా తవ్వకాలను నిర్వహిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఇటు రెవిన్యూ అధికారులు గానీ అటువైపు విజిలెన్స్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాన్ని ఆనుకుని ఉన్న ఈ కొండ ను పేలుడు పదార్థాలను వినియోగించి రాళ్లను వెలికి తీస్తుంటారు సమీపంలోనే జనావాసాలు ఉండటంతో పాటు, పశువుల పాకలు కూడా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పుష్కలంగా ఉన్న కొండపై రాళ్లను వెలికి తీయడమే కాకుండా గ్రావెల్‌ను కూడా వెనుక తీయడం వలన ఆ ప్రదేశం అంతా ఖాళీగా కావడంతో ఆ స్థలాన్ని కూడా కబ్జాకు గురవుతూనే ఉంది. ఇంత అక్రమాలు జరుగుతున్న రెవెన్యూ, విజిలెన్స్ అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడంపై అధికారుల తీరును తప్పుపడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అనధికారికంగా అక్రమ తవ్వకాలను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని కొండను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

# పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు కొండంత అండగా నిలుస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి వెల్లడించారు. ఆదివారం నెల్లిమర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముంజేరులో పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆమె పంపిణీ చేశారు. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి మొయిద జంక్షన్‌లో నివాసముంటున్న తరిమి ప్రియాంక హృదయ సంబంధ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈమెకు ఎమ్మెల్యే రూ. 2 లక్షల 6900 చెక్కును అందజేశారు.

అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితు లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ జనసేన నాయకులు గంటా సతీష్, అప్పికొండ రవికుమార్ మాట్లాడుతూ నెల్లిమర్ల నగర పంచాయతీలో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పని చేస్తామని చెప్పారు. మునుపెన్నడూ లేనివిధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పరుగులు తీస్తుందని చెప్పారు.

# ఏడువంపుల గేడ్డకు మోక్షం లేదా



**రామభద్రపురం మేజర్ న్యూస్22 ఫిబ్రవరి :** మండల పరిధిలో పాత రే గకొత్త రేగ మధ్య ఉన్న ఏడుపులగడ్డ కు మోక్షం లేదాఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు ఎన్నికలు ముందు రాజకీయ నాయకులు ఇచ్చినా హా మీలు నేటికీ అమలు కాలేదు అని మహిళలు అంటున్నారు మా ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే ఈ కాజు వ నిర్మిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఎటువంటి చలనం లేదని పలువురు వాపోతున్నారు ఈ కాజుగుండా 13 గిరిజన గ్రామాలు రాకపోకలు సాగిస్తున్నారు. వర్షాకాలంలో స్కూలుకు వెళ్ళటానికి విద్యార్థులు కూడా నానా తంటాలు పడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు రాజకీయనాయకులు స్పందించి కాజు వనిర్మాణాన్ని కృషి చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రెడ్డిపల్లి లో సర్కార్ భూమి కబ్జా!!

**- తహసీల్దార్ కనుసన్నల్లో భూ దోపిడీ - రికార్డులు సాక్షిగా ప్రభుత్వ భూమి గా ఉన్నా .. అధికారులు ధారాదత్తం - కబ్జాలో కూటమి నేతలే ప్రధాన హస్తం? - ప్రభుత్వ భూమిలో రిసార్ట్ లు కు సన్నాహాలు!! - కోట్లాది రూపాయలు సర్కార్ సొమ్ము గోల్ మాల్ - పద్మనాధుడి సాక్షిగా భూ దాష్టికం - జిల్లా కలెక్టర్ దృష్టి సారించకపోవడం తో అనేక అనుమానాలు..!**

పద్మనాభం, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములు కబ్జా కోరల్లో చిక్కుకుంటున్నాయి. కూటమి నాయకులు అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను అప్పనంగా దోచుకుంటున్నారు. కొందరు నాయకులు స్థానిక ఎమ్మెల్యేల పేర్లు చెప్పుకొని తమ దందాకు తెర లేపుతున్నారు. తమ మాట వినని అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు. దీంతోఅధికారులు సైతం జీ హుజూర్ అంటూ చేతులు కట్టుకుని తలాడిస్తూ కూటమి నేతలు చెప్పింది చేస్తూ ప్రభుత్వ భూముల కబ్జాకు పరోక్షంగా సహకరిస్తున్నారు. ప్రభుత్వ భూములను కాపాడుతాము, కబ్జా భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు చెప్పడం జరిగింది. అధికారులకు ఈ మేరకు సూచాయిగా ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. విశాఖలో ప్రభుత్వ భూములను కబ్జాదారులు కొల్లగొడుతూ కోట్ల రూపాయలను వెనకేసుకుంటున్నారు. పద్మనాభం మండలం, రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో భూ కబ్జాకు తెర తీసిన వారిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రకటనలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీంతో ప్రతిపక్ష పార్టీలు అధికారుల తీరుపై మండిపడుతున్నాయి. స్థానిక కూటమి నేత సహకారంతో కొనసాగుతున్న ఆక్రమణల విషయంలో అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ కబ్జాలను ప్రోత్సహిస్తూ ఉండడం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ సర్వేనెంబర్ 307 లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి రిసార్ట్ ల నిర్మాణం చేపడుతున్న వారిపై స్థానికంగా ఫిర్యాదులు వచ్చినప్పటికీ కూడా అధికారులు సీరియస్ గా స్పందించకుండా మీన మీసాలు లెక్కిస్తున్నారని ప్రతిపక్ష పార్టీ నేతలు ధ్వజమెత్తుతున్నారు. అడ్డగోలుగా ఆక్రమణలు చేపట్టి అక్కడ దర్జాగా నిర్మాణాలు చేపడుతున్న వారికి స్థానిక కూటమినేతలు పూర్తిగా సహకరిస్తూ ఉండటంవల్ల కబ్జాలు పర్వం యదేచ్చగా కొనసాగుతుంది. మరో పక్క స్థానిక రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదంటూ ప్రకటనలు చేస్తున్నారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నారు. కానీ ఇంత బహిరంగంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్కడ రిసార్టులు కడుతున్న విషయం తెలిసినప్పటికీ రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తూ ఉండటంపై ప్రతిపక్ష పార్టీ నేతలు మండిపడుతున్నారు.

### - రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..?

పద్మనాభం మండలం రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో కబ్జాదారులు ప్రభుత్వ భూములు సైతం విడిచిపెట్టడం లేదు. తాజాగా రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 307 లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించి రిసార్ట్ లు నిర్మిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. పేదవాడు ఒక సెంటు భూములు పాకు వేసుకుంటే ఒప్పుకోని అధికారులు, ఇలా రిసార్ట్ ల నిర్మాణానికి మాత్రం కోట్ల విలువ చేసే భూమిని కబ్జా చేస్తుంటే అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి కళ్ళు మూసుకుంటున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్ల రూపాయల వ్యాపారం చేయడం వెనుక స్థానిక నేతల హస్తం కూడా ఉన్నట్లు తెలుస్తుంది. పద్మనాభం మండలానికి సమీపంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం ఒకవైపు జరుగుతుండటం, మరొకవైపు ఈ విమానాశ్రయం కు అతి సమీపాన ప్రభుత్వ భూములు పద్మనాభం ప్రాంతంలో ఎక్కువగా ఉండటం చేత ఈ ప్రాంతంలో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వాళ్లలో కూటమి నేతల ప్రమేయం ఎక్కువగా ఉందని పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించినప్పటికీ ఈ నేతల పరిస్థితి మారడం లేదనేది తేటతెల్లమవుతుంది. ఈ రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో అనధికారికంగా నిర్మిస్తున్న రిసార్ట్ లలో ఇదే ప్రాంతానికి చెందినటువంటి కూటమి నేత ప్రమేయం ఎక్కువగా ఉందనే అభియోగాలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి హెచ్చరించినప్పటికీ కూడా మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అనే విధంగా ఈ గ్రామంలో ఉన్నటువంటి కూటమి నేత అక్రమాలకు హద్దులు లేకుండా పోతుందని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

### -సర్కార్ భూములు మాయంలో కూటమినేతల హస్తం..!

పద్మనాభం మండలంలో ఉన్నటువంటి రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 307 లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించి రిసార్ట్ ల నిర్మాణానికి, 50 అడుగుల రోడ్లు వేయడానికి అనుకూలంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు స్థానికులు వాపోతున్నారు. రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో ఈ ఒక్క సర్వే నెంబర్ లోనే కాకుండా వేర్వేరే సర్వే నెంబర్లలో కూడా ఈ కూటమి నేత చాలా ఆక్రమణలు చేసినట్లు స్థానికులు చర్చించుకునే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ భూములు ఆక్రమించి అడ్డగోలుగా అనధికార రిసార్ట్ నిర్మాణాలు చేపడుతున్న వారికి ఈ కూటమి నేత అండదండలు పుష్కలంగా ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరగకుండా, కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా బాధ్యతగా నడుచుకోవలసిన కూటమి నాయకులే ఇలా భూములు ఆక్రమించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కూటమి నేత చేస్తున్న దారుణాలపై సామాన్యులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే, వారిపై కక్షపూరితంగా వ్యవహరించటం, రాజకీయ అధికార బలాన్ని అడ్డుపెట్టుకొని ఆ సామాన్యులను ఇబ్బంది పెట్టే పరిస్థితి తీసుకువస్తారనే విషయం అందరికీ తెలిసిందే. దీనివలన చాలామంది సమాజానికి తన వంతు పాత్రగా ఎంతో కొంత మంచి చేయాలనే ఆలోచన ఉన్నటువంటి ఎంతోమంది సామాన్యులు ఇటువంటి దారుణాలు చూసి చూడనట్లుగా ఉండవలసిన పరిస్థితి నెలకొంది. మరీ ముఖ్యంగా ఈ కూటమి నేత చేస్తున్న కబ్జాల వలన పార్టీకి కూడా చెడ్డ పేరు వస్తుందనే ఆందోళన తెలుగు తమ్ముళ్లలో ఎక్కువైంది. అంతేకాకుండా ప్రభుత్వ భూములు ఎక్కడున్నాయో చూసి, వాటిని కబ్జా చేయడమే కాకుండా వాటిపై తప్పుడు పత్రాలను కూడా సృష్టించి వ్యాపారం చేయటంలో ఈ కూటమి నేత దిట్ట అని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకి చెడ్డ పేరు తీసుకొస్తున్న ఈ కూటమి నేతపై దృష్టి పెట్టాలని తెలుగు తమ్ముళ్లు కొంతమంది గంటా శ్రీనివాసరావుని కోరుకుంటున్నారు.

### - అవినీతి మత్తులో రెవెన్యూ అధికారులు!!

రోడ్డు పక్కన చిన్న చిన్న షాపులు,బడ్డీలు నిర్వహించుకునే వాళ్ల దగ్గరికి వెళ్లి పెత్తనం చెలాయించే రెవెన్యూ అధికారులు, కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసే వాళ్ళ దగ్గర మాత్రం చేతులు కట్టుకొని నిలబడే పరిస్థితి పద్మనాభం రెవెన్యూ అధికారులకే చెల్లింది. రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో జరిగినటువంటి భూ దోపిడీపై స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ని వివరణ కోరగా రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 307లో 9.650 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, దానిలోనుండి 2.500ఎకరాల భూమికి సంబంధించి 40 సంవత్సరాల క్రితమే ఒకరికి డి ఫామ్ పట్టా మంజూరు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా మరొక 0.34 సెంట్ల ప్రభుత్వములో రహదారి నిర్మాణం కూడా చేపట్టినట్లు తెలియజేశారు. లోపల జిరాయితీ భూమి ఉన్నందువలన రోడ్డుకి ఆనుకొని ఉన్న ప్రభుత్వములో రోడ్డు నిర్మాణం చేపట్టడం తప్పు కాదంటూ, భూ ఆక్రమణదారులకు వత్తాసు పలికే విధంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ భూములను సవరక్షించవలసిన అధికారులే ఇలా వత్తాసు పలకడం చూసి స్థానికంగా ఉన్న ప్రజలు ఆశ్చర్యపడే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ భూమి ఆక్రమించి రిసార్ట్ ల నిర్మాణం చేపడుతున్నారని తెలిసి, పనులు నిలిపివేయకుండా తిరిగి తహశీల్దార్ దృష్టిలో పెట్టామని, ఆయన ఏం చెప్తే మేము అదే చేస్తున్నామని వివరణ ఇచ్చారు.

- తహశీల్దార్ వివరణ!!

రెడ్డిపల్లి రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 307 లో 9.650 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండటం వాస్తవమేనని, దీనిపై సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వ భూమిని ఆక్రమించి రిసార్ట్ ల నిర్మాణం చేపట్టినట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేవారు ఏ స్థాయి వ్యక్తులైనా సరే ఉపేక్షించేది లేదని, ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఉద్యమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి జనసేన మండల అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు



**ఆనందపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సందీప్ పంచికర్ల సూచనలు మేరకు కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ అండగా ఉంటుంది అని క్రియాశీలక సభ్యత్వం ద్వారా పార్టీ బలోపేతం అవుతుందని ఆనందపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు పేర్కొన్నారు. ఆదివారం ఆనందపురం జనసేన రూరల్ పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీ ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు జనసేన పార్టీ గుర్తించి సమూచిత స్థానంలో నిలబెడుతుందని ఎవరు అధైర్య పడద్దని దిశా నిర్దేశాన్ని ఇచ్చారు. ఈనెల 26 నుంచి ప్రారంభం కానున్న ఉద్యమి, సాదక్ కార్యక్రమం ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వలు నమోదు అవ్వాలని తద్వారా మన జనసేన పార్టీకి బలం చేకూరుతుందని తెలిపారు. మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి కోరుకొండ, ఉపాధ్యక్షులు బాలు,శివకృష్ణ, వేములవలస పిఎసిఎస్ ఛైర్మన్ రౌతు నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ కుప్పా. రామలక్ష్మి, మండల ఐటీ కోఆర్డినేటర్ తాడివాడ ప్రశాంత్, వివిధ పంచాయతీ నాయకులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ‘నేడు డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి’ కార్యక్రమం

**- సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి పిలుపు**




**విశాఖసిటీ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలోని విద్యుత్ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ‘డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకురావచ్చని వెల్లడించారు. విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. వినియోగదారులు 8688400499 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల మంజూరులో జాప్యం, సరఫరా పునరుద్ధరణలో ఆలస్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్‌కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై ఫిర్యాదులు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి విజ్ఞప్తి చేశారు.

# జవాన్ అమృత్ కుమార్ అంతిమ యాత్రలో కృష్ణ చైతన్య

**నరసన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** మణిపూర్‌లో విధి నిర్వహణలో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్ అమృత కుమార్ అంతిమయాత్రలో యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య ఆదివారం పాల్గొన్నారు. నరసన్నపేట మండలం చిక్కాలవలస గ్రామానికి చెందిన దంత అమృత్ కుమార్ (41) ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందారు. డ్యూటీలో ఉండగానే ఒక్కసారిగా అనారోగ్యానికి గురైన ఆయనను ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు:అమృత్ కుమార్ మరణవార్తతో చిక్కాలవలస గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆదివారం గ్రామానికి చేరుకున్న ఆయన భౌతికకాయానికి గ్రామస్తులు, బంధువులు కన్నీటి వీడ్కోలు పలికారు. దేశం కోసం సేవలందిస్తూ ప్రాణాలు కోల్పోయిన జవాన్ మృతిపై సర్వత్రా సంతాపం వ్యక్తమైంది.

**- కుటుంబానికి అండగా ఉంటాం - డాక్టర్ కృష్ణచైతన్య**

చిక్కాలవలసలో జరిగిన జవాన్ అంత్యక్రియలకు యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య హాజరై నివాళులర్పించారు. అమృత్ కుమార్ పార్థివ దేహంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ధైర్యంగా ఉండాలని కోరారు. "చిన్న వయసులోనే దేశ సేవలో ఉన్న జవాన్ మరణించడం అత్యంత బాధాకరం. అమృత్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ప్రయోజనాలు అందేలా తమ వంతు కృషి చేస్తాం" అని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బొబ్బాది ఈశ్వరరావు, మండల ఉప అధ్యక్షులు కింతలి చలపతి సర్పంచ్ సదగాన రవి , ఆరంగి శ్రీనివాసరావు , ఆడంగి సూర్యనారాయణ , ఎంపిటిసి యాళ్ళ అప్పలనాయుడు , ముద్దాడ గణపతి , మొయ్యి లచ్చున్నాయుడు , కనపల అరవింద్ పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటం



**నరసన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. తేజేశ్వరరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కే.నాగమణి పిలుపునిచ్చారు. ఆదివారం నరసన్నపేట ఎంపీడీవో ఆఫీస్ వద్ద సిఐటియు నరసన్నపేట మండల విస్తృత సమావేశం జరిగింది. అంగనవాడి, ఆశ,మధ్యాహ్నభోజనం, వివోఏ,తదితర స్కీంవర్కర్లకు వేతనాలు వెంటనే పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 22,23 తేదీల్లో ప్రాజెక్ట్ కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని అన్నారు. 25,26 తేదీల్లో జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలో పాల్గొనాలని అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.ఆశా కార్యకర్తలసమస్యల పరిష్కరించాలని కోరుతూ మార్చి 5న ఛలో విజయవాడ జయప్రదం చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్దరించి కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నరసన్నపేట మండల కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ గా తర్ల.లక్ష్మణరావు, కమిటీ సభ్యులుగా బోర. సూర్యనారాయణ,గొల్లంగి బొవ్వోజి, ఏ.రాధ, ఆర్. కాంతమ్మ, ఎస్.గంగమ్మ, వి.కళావతి, గొలివి. నాగమణి, ఉష, గొల్లంగి. బొవ్వోజి, బి.లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అమరావతి, అంగన్వాడీ వర్కర్స్&హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ, సిఐటియు జిల్లా కోశాధికారి అల్లు.సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు సిహెచ్ లత , ఎస్ త్రినాధమ్మ, పి.రాంబాయి, వై.రమ, పి. సుమలత, నందినిదాస్, పి. మోహనరావు, కే.నరసింహ తదితరులు పాల్గొన్నారు

## సమాజ శ్రేయస్సు కోరేవారు పాత్రికేయులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** సమాజ శ్రేయస్సు కోరేవారే పాత్రికేయులని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు, టీడీపీ 6వ వార్డు ఇంచార్జ్ పాతిన రమణ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన ఆమదాలవలస ప్రింట్ మీడియా అధ్యక్షుడు గురుగుబెల్లి రమణారావు, ఉపాధ్యక్షుడు తాండ్ర అప్పలనాయుడు, కార్యదర్శి అన్నెపు మోహనరావు, కోశాధికారి లక్కోజి దుర్గారావు, సంయుక్త కార్యదర్శి పేడాడ వాసుదేవరావులకు ఆత్మీయ సత్కారాన్ని నాదానపురం గ్రామంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత్రికేయులు అలుపు ఎరుగని కార్మికులను కొనియాడారు. సమాజం శ్రేయస్సు, ప్రజా హితం కోసం నిత్యం వార్తల సేకరణలో ముందుంటున్నారని చెప్పారు. అటువంటి పాత్రికేయులకు ఆత్మీయ సత్కారం చేయడం ఆనందంగా ఉందన్నారు. వార్డు ఇంచార్జ్ పాతిన రమణ మాట్లాడుతూ పాత్రికేయులు సమస్యలు గుర్తించి వాటిని వార్త రూపంలో మలచి పరిష్కారానికి మార్గాలు చూపుతున్న నిర్దేశకలని సేవలను కొనియాడారు. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నారని చెప్పారు. పాత్రికేయులకు సన్మానించిన వారిలో సనపల రాజేష్ తో పాటు సీనియర్ పాత్రికేయులు కె.వి. రమణ, దుప్పల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక



- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** నేడు (సోమవారం )ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నేరుగా పై కార్యక్రమములో లేదా ఆన్లైన్ లో పీజీఆర్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. రెవిన్యూ సమస్యలపై పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ సమాంతరంగా ఈ కార్యక్రమంలో నిర్వహించబడును.అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




## గ్రామాల పరిశుభ్రతే కూటమి ప్రభుత్వం



**- ఎమ్మెల్యే గొండు శంకర్**

**శ్రీకాకుళం ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాలోని గార మండలం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో గ్రామ పరిశుభ్రతను మెరుగుపరచే లక్ష్యంతో ట్రై సైకిల్స్ మరియు చెత్త సేకరణ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పంచాయతీకి ఒక ట్రై సైకిల్ ఆరు చెత్తడబ్బాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఉందని పేర్కొన్నారు. గ్రామాల్లో చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గ్రామ పంచాయతీలకు అందజేస్తున్న ట్రై సైకిల్స్ మరియు చెత్త సేకరణ పరికరాలు పారిశుధ్య నిర్వహణను సులభతరం చేస్తాయని ఆయన అన్నారు. గ్రామాలను స్వచ్ఛంగా,ఆరోగ్యవంతంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని సూచించారు.గ్రామాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, చెత్త సేకరణ వాహనాల ద్వారా సక్రమంగా నిర్వహించాలని ఆయన ప్రజలను కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను గ్రామ ప్రజలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని, గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి గార జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత, స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక నాయకులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి కార్యక్రమాలు మరింత ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళులు



**శ్రీకాకుళం ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:** 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య సమరానికి పదేళ్ల ముందే బ్రిటీష్ దుష్టపాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన తెలుగు మహావీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 175వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఉదయం అదనపు ఎస్పీ పి శ్రీనివాసరావు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీ పి. శ్రీనివాసరావు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశభక్తి, త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు.తొలితరం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య సాధనలో తమ ప్రాణాలను అర్పించిన వీరుల త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని,వారి ఆత్మస్థైర్యం, దేశభక్తి మనందరికీ ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## కొండాపురం లో సిసి రోడ్లు ప్రారంభం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండలం లో కొండాపురం గ్రామం లో సిసి రోడ్స్ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ అభివృద్ధి కార్య క్రమంలో గ్రామ పెద్దలు కొండాపురం టిడిపి నాయకులు ఎంపీటీసీ కరణం మురళి, జనసేన నాయకులు డొశీపాక సాయికుమార్ గ్రామ సర్పంచ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు అందరూ పాల్గొనడం జరిగింది.

## ఎల్.ఈ.డి.హెడ్ లైట్లను వెంటనే తొలగించాలి

### వాహనదారులకు, ఎం.వి.ఐ. హెచ్చరిక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాత్రివేళల్లో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నిరోధించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఇకపై మోటారు వాహనదారులు తమవాహనాలకు ఎటువంటి ఎల్.ఈ.డి. హెడ్ లైట్లను వినియోగించరాదని ఇందుకు విరుద్ధంగా ఏవాహనదారుడు వ్యవహరించినా కఠినచర్యలు తప్పవని పాలకొండమోటారు వాహనాల తనిఖీ అధికారి తంగి వేణుగోపాలరావు హెచ్చరించారు.

శనివారం పట్టణంలోని పలు ప్రధానమార్గాలలో రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ, నేటి నుండి ఏఒక్క మోటారువాహానానికీ ఎల్.ఈ.డి. లైట్లువినియోగించరాదని, ఇప్పటికే వీటిని అమర్చుకున్న వాహనదారులు వెంటనేవాటిని తొలగించాలన్నారు. ఈ విషయంలో నిరంతరం తమ పర్యవేక్షణ ఉంటుందని, ఏ వాహనదారుడైనా నిబంధనలను అతిక్రమించి ఎల్.ఈ.డి. లైట్లను వినియోగిస్తూ పట్టుబడితే భారీ జరీమానాతోపాటు, చట్టపరమైన చర్యలుకూడా తీసుకుంటా మని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా ఎల్.ఈ.డి. లైట్లవలన ఎదురుగావచ్చే వాహనదారులకు వీటి కాంతి నేరుగా కంటిపై ప్రసరించటంతో రోడ్డుని గుర్తించలేక ప్రమాదాలబారిన పడుతున్నారని, ఇటువంటి ప్రమాదాలకు అవకాశంలేకుండా ప్రతి ఒక్క వాహనదారుడు సహకరించాలని ఆయన కోరారు. తమ ఆదేశాలు ద్విచక్రవాహనం నుండి భారీ వాహనాలకు కూడా వర్తిస్తుందని, ఈవిషయం ప్రతి ఒక్క వాహనయజమాని గుర్తించి తమ వాహనాలకు గల ఎల్.ఈ.డి. లైట్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆయనతోపాటు ఎం.వి.ఐ. కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు



**సీతంపేట (మేజర్ న్యూస్) :** మద్యం తాగి వాహనాలు నడపరాదని స్థానిక ఎస్ఐ వై.అమ్మన్న రావు హితవు పలికారు. ఆదివారం సంత మార్కెట్ వద్ద చైతన్య సదస్సు నిర్వహించారు. మితిమీరి ప్రయాణీకులను వాహనాల్లో ఎక్కించరాదని, త్రి బుల్ రైడ్ చేయరాదని, లైసెన్సులు కలిగి ఉండాలన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**స్థానిక ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ వెల్లడి**
**తెలియని వారు పంపే క్యూ ఆర్ కోడ్స్ పట్ల భద్రం**
**లోకేషన్ వివరాల కోసం పంపే క్యూ ఆర్ కోడ్స్‌తో జాగ్రత్త**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫకృద్దీన్ వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు.మద్యం మత్తులో వాహనా లు నడిపితే ప్రమాదాలకు గురవ్వ డం లేదా ఇతర వాహనాలను ఢీ కొట్టి ప్రమాదాలకు కారణం అవుతు న్నారన్నారు.ఈతరహా వాహనదా రులను కట్టడి చేసేందుకు మరియు ప్రమాదాలను నియంత్రించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తగు చర్యలు చేపడుతున్నామన్నారు. అదే విధంగా తెలియని వారు పంపే క్యూ ఆర్ కోడ్స్‌తో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. లొకేషన్ వివరాల కోసం పంపే క్యూఆర్ కోడ్స్ తో జాగ్రత్త వహించాలన్నారు. అపరిచితుల నుంచి వచ్చే మెసేజ్‌లను ఎట్టి పరిస్థితులలోనూ నమ్మ వద్దని ఎస్ఐ షేక్ ఫకృద్దీన్ కోరారు.

## శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికలు వసతి గృహం గాయత్రి నగర్, సాంఘిక సంక్షేమ బాలికలు వసతి గృహం ఇందిరానగర్ కాలనీ, గిరిజన సంక్షేమ బాలురు వసతి గృహం ఇందిరానగర్ లలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝాన్సీ బాయి, మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు.

**బాలబాలికల రక్షణ కోసం 1972 :** సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, మహిళా ఏఎస్ఐ జి.ఝాన్సీ భాయ్, మహిళా హెడ్ కానిస్టేబుల్ ప్రకృతాంబ, కానిస్టేబుల్స్, రాము, శోభారాణి పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు ఉచితంగా ఎగ్ కార్ట్‌లు

**– మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు – మరుపెంట, రావివలస, సీతారాంపురం గ్రామాలకు మంజూరు**
**– మండలానికి మూడు ఎగ్ కార్టు మంజూరు...ఏపీఎం అప్పల నాయుడు – డ్వాక్రా మహిళల ఉపాధి లక్ష్యంగా ఎగ్ కార్ట్‌లు అందజేత**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** అధిక పోషకాలు కలిగిన కోడిగుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చంటూ నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) విస్తృత ప్రచారం చేపట్టింది. ఈనేపథ్యంలో కోడిగుడ్లు వినియోగంను పెంచడం ద్వారా ఆరోగ్యవంతమైన సమా జాన్ని నిర్మించడంతో పాటు డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా చేయూత నిచ్చేందుకు సొసైటీ ఫర్ ఎలిమి నేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ఫ్)తో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగముగా దాదాపు 50 వేల రూపాయలు విలువ చేసిన ఎగ్ కార్ట్ లను డ్వాక్రా మహిళలకు ఉచితంగా అందించే విధముగా రాష్ట్ర ప్రభు త్వం తగు చర్యలు చేపట్టింది. డ్వాక్రా మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ఎగ్ కార్ట్ ల వినూత్న పథకానికి శ్రీకారం చుట్టింది. కోడి గుడ్లు కేవలం ఆరోగ్యా నికి మాత్రమే కాదు డ్వాక్రా మహి ళలకు ఆదాయం వస్తుందని చెబుతున్నారు. నిత్యం కోడిగుడ్లు వంటకాలతో పోషకాహార మును అందిస్తూ డ్వాక్రా మహిళలు రోజువారి ఆదాయం పొందేందుకు ఎగ్ కార్ట్‌లు దోహదపడతాయి.

ఇటీవల కాలంలో పల్లె, పట్టణము అన్న భేదం లేకుండా ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లే. ఆయా సెంటర్లలో ఎగ్ ఫ్రైడ్ రైస్, ఎగ్ నూడిల్స్, ఎగ్ బజ్జీ ,ఆమ్లెట్లు వంటివి సర్వ సాధారణ మైపోయాయి. అదే విధంగా దోసెలపై కోడిగుడ్లను ఆమ్లెట్ తదితర వంట కాలు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. ఒక యూనిట్ విలువ 50 వేల రూపా యలు కాగా ఇందులో 35 వేల రూపాయలు యూనిట్ కాగా, మరో 15 వేల రూపాయలు విలువైన వంట సామాగ్రిని అందించనున్నా రు. ఈయూనిట్ ద్వారా వ్యాపారం చేసే డ్వాక్రా మహిళలు నెలకు 20 వేల రూపాయల వరకు ఆదాయం పొందేలా ప్రభుత్వం



రూపకల్పన చేసింది. ప్రతీ రోజు విభిన్న రుచు లతో గుడ్లు తినే అలవాటును ప్రోత్సహించడం తోపాటు అన్ని రకాల గుడ్డు వంట కాలను ఒకే చోట అందించడం ఎగ్ కార్ట్ ల లక్ష్యం. డ్వాక్రా మహిళలు వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవసర మైన రుణ సదుపాయమును కల్పించనున్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి వంటే పథకాల కింద డ్వాక్రా మహిళలకు అవసరమైన రుణాలను అందించడం జరుగు తుందని తెలిపారు. మండలానికి ప్రస్తుతం సీతారాంపురం, రావి వలస, మరుపెంట గ్రామాలకు మూడు ఎగ్ కార్ట్ లు మంజూరు అయ్యాయన్నారు. కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.

## బాధితులకు అండగా అమ్మ సేవా ఫౌండేషన్



దత్తిరాజేరు(మేజర్ న్యూస్): మండలంలోని షికారు గంజి గ్రామానికి చెందిన అమ్మ సేవా ఫౌండేషన్ అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచింది. ఇటీవల రామచంద్రపురం పంచాయతీ పరిధిలో లింగరాజు పురం గ్రామంలో అగ్ని ప్రమాదం సంఘటనలో కెల్ల సింహాచలమమ్మ, రెడ్డి చిన్నమ్మి ఇల్లు కాలి బూడిద అయ్యాయి. ఈ ప్రమాద సంఘటన తెలిసి ఫౌండేషన్ అధ్యక్షులు సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం బాధితులకు నిత్యవసర సరుకులు బియ్యం, రెండు ఫ్యాన్లు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మనిధి అందజేతతో హిందూ ధర్మ పరిరక్షణకు పిలుపు



**బాడంగి, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం లక్ష్మీపురం పంచాయతీ మధుర గ్రామమైన ఎరుకులపాక గ్రామంలో హిందూ ధర్మ పరిరక్షణకు గ్రామస్తులు మరోసారి తమ అంకితభావాన్ని చాటుకున్నారు. గ్రామం తరపున తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని శ్రీ సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులకు ప్రతి సంవత్సరం అందజేస్తున్న ధర్మనిధిని ఈ సంవత్సరం కూడా ఆదివారం ఘనంగా సమర్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి వంద రూపాయలు చొప్పున సేకరించి మొత్తం రూ. 12,500లను ధర్మనిధి రూపంలో అందజేశారు. ఈ ధర్మనిధిని గ్రామం తరపున బాడంగి వైస్ ఎంపీపీ పాలవలస గౌరు ఫౌండేషన్ సభ్యులకు అధికారికంగా అందించారు. ఈ సందర్భంగా పాలవలస గౌరు మాట్లాడుతూ భారతదేశం ధర్మభూమి అని, హిందూ ధర్మం ప్రపంచానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. “మన దేశం భారతదేశం, మా ధర్మం హిందూ ధర్మం. హిందువులంతా, ధర్మగంగ బిందువులం. హిందూ ధర్మం గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, దాన్ని కాపాడుకోవడం ప్రతి హిందువు బాధ్యత” అని స్పష్టం చేశారు. గ్రామస్తులందరూ ఏకమై ధర్మ పరిరక్షణకు సహకరించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, శ్రీ సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం కొనుగోలుకు ఆర్థిక సాయం



**బొబ్బిలి, ఫిబ్రవరి 22: మేజర్ న్యూస్ :** హెచ్ఐవితో బాధపడుతూ పౌష్టికాహారం కొరకు ఇబ్బంది పడుతున్న బాధితులకు బొబ్బిలికి చెందిన కారుణ్య ఫౌండషన్ సంస్థవ్యవస్థాపక చైర్మన్ జేసీ రాజు సహకారంతో సభ్యులు ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆదివారం కారుణ్యఫౌండషన్ కార్యాలయ ప్రాంగణంలో కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎన్ రమేష్ చిన్నారావు ,రామ కృష్ణ లుఎ×ఎ బాధితులకు పౌష్టికాహారం నిమిత్తం 20 వేల రూపాయలను చైల్డ్ ఫౌండ్ ఇండియా జిల్లా మేనేజర్ ఎస్ అప్పల నాయుడు,సూపర్ వైసర్ ప్రసాద్ లకు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో హెచ్ఐవి బాధితులకు అవసరమైన ఆహారం అందించగలుగుతున్నామన్నారు. కారుణ్య సంస్థ అందించిన ఆర్థిక సహకారంతో త్వరలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. కారుణ్య సబ్యులకు వారు కృతజ్ఞతలు తెలియ చేశారు. వీరితో లాబ్ టెక్నిషియన్ సోమేశ్వరరావు, లింక్ వర్కర్స్ నిర్మల, హరి, విజయ, షర్మిల, మణి, విజయ, శ్రీదేవి, విజయలు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయండి : జిల్లా అధ్యక్ష కార్యదర్శులు




**బొబ్బిలి, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్) :** జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని జిల్లా దివ్యాంగుల సేవా సంఘం, (డి.వి.ఎస్.ఎస్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోను తిరునాధరావు, తాడ్డి హరిబాబు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారందివ్యాంగుల సేవా సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన లో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్నటువంటి బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఫ్రీ బస్సు సౌకర్యం తక్షణమే కల్పించాలని ఆన్లైన్లో అప్లై చేసిన యుడిఐడి కార్డులను సకాలంలో దివ్యాంగులకు అందజేయాలని కోరారు. సూరిటీ లేకుండా షరతులతో దివ్యాంగులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవాలని తెలిపారు. మూడు చక్రాల మోటార్ వాహనాలను వెంటనే ఇవ్వాలని, దివ్యాంగులు అందరికీ ప్రతి నియోజకవర్గంలోప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కంపెనీలో కూడా దివ్యాంగులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని. అర్హత కలిగిన ప్రతి దివ్యాంగునికి తక్షణమే పింఛన్లను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగపండు వెంకీ, కోశాధికారి పాపారావు, కమిటీ సభ్యులు లక్ష్మి, జగదీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి బాడంగి పోలమాంబ గ్రామదేవత మహోత్సవాలు ప్రారంభం

**బాడంగి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** బాడంగి మండల ప్రజల ఆరాధ్యదైవం, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల కొంగుబంగారం అయిన శ్రీశ్రీ శ్రీ పోల మాంబ గ్రామదేవత అమ్మవారి వార్షిక మహోత్సవాలు నేటి నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ సంవత్సరం సంభవించిన సూర్యగ్రహణం కారణంగా సంప్రదాయ తేదీల కంటే ముందుగానే అమ్మవారి పండుగను నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు.

గ్రామమంతా భక్తిశ్రద్ధలతో కళకళలాడు తోంది. ప్రతి ఇంటిలో పండుగ సందడి నెలకొంది.



గ్రామ పెద్దల నిర్ణయం మేరకు పండుగ కార్యక్రమాలు ఈ విధంగా జరుగనున్నాయి. సోమవారం: తులేళ్ల కార్యక్రమం మంగళవారం : ఉయ్యాల కంబాల మహోత్సవం బుధవారం: అణుపు కార్యక్రమం ఈ మూడు రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపాకటాక్షాలు పొందుతారని గ్రామ పెద్దలు తెలిపారు. అమ్మవారి పండుగ గ్రామ ఐక్యతకు ప్రతీకగా, భక్తి భావానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కావున గ్రామ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు సమాచారం అందించి, పండుగలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు విజ్ఞప్తి చేశారు.

## చెరుకు రైతులకు సాంకేతికతే భవిష్యత్ మాదిరెడ్డి ప్రతాప్





**బాడంగి, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్) :** మారుతున్న కాలానికి అనుగుణంగా చెరుకు రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సాగులో నూతన పద్ధతులను అవలంబిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి, అధిక ఆదాయం సాధించవచ్చని ఆంధ్రప్రదేశ్ రోడ్డు భద్రతా మండలి చైర్మన్ మాదిరెడ్డి ప్రతాప్ పేర్కొన్నారు. డొంకిని వలస ఎత్తు బ్రిడ్జి సమీపంలో గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో ఆ సంస్థ సభ్యులు, మండలి ప్రతినిధులతో ఆదివారం ఆయన సమావేశమయ్యారు. సంస్థ సీఈఓ ఎల్. శాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని బారామతి ప్రాంతంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సాంకేతికతను వినియోగించి చెరుకు సాగులో విశేష విజయాలు సాధించిన రైతుల ప్రగతిని ఆయన వివరించారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం రైతులకు కొత్త అవకాశాలను తెరుస్తోందని, దీనివల్ల ఉత్పాదకత పెరిగి ఆదాయం గణనీయంగా వృద్ధి చెందుతుందని తెలిపారు.


రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక విధానాలను అవలంబించేందుకు ముందుకు రావాలని సూచించారు. అనంతరం బెల్లం తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, తృణ ధాన్యాలతో తయారు చేస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. రైతుల సంఘం చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకుని వారి కృషిని అభినందించారు. రైతుల అభివృద్ధికి ఇలాంటి సమిష్టి ప్రయత్నాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

## ముగడ న్యూ కాలనీలో సత్యరావు మాస్టారు విగ్రహావిష్కరణ



**బాడంగి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** బాడంగి మండలంలోని ముగడ న్యూ కాలనీలో స్వర్గీయ పి. సత్యరావు మాస్టారు విగ్రహాన్ని ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే బేబీ నాయన, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. ఈ విగ్రహాన్ని సత్యరావు మాస్టారు కుటుంబ సభ్యులు వారి సేవలను స్మరించుకుంటూ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ సత్యరావు మాస్టారు ఎక్కువకాలం బాడంగి, ముగడ ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా సేవలందించి అనేక మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దారని కొనియాడారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన వద్ద విద్యాభ్యాసం చేసిన అనేక మంది విద్యార్థులు సైనిక్ స్కూల్, నవోదయ విద్యాలయాలలో ప్రవేశం పొందడం, పెద్ద పెద్ద ఉద్యోగాలు చేయడం ఆయన బోధనా నైపుణ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సత్యరావు మాస్టారు విద్యా సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

# మున్సిపల్ కార్యాలయంలో హ్యాపీ సండేలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, ఫిబ్రవరి 22: మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు మరియు బొబ్బిలి నియోజక వర్గ గౌరవ శాసన సభ్యులు శ్రీ బేబినాయన ఆదేశాలతో ఆదివారం బొబ్బిలి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని గౌరవ మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా యోగాసనాలు వేయుట జరిగింది. తర్వాత పురపాలక చైర్ పర్సన్ శరత్, మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి మరియు మున్సిపల్ సిబ్బంది అందరూ కలిసి షటిల్ బాడ్మింటన్ క్రీడ ఆడుట జరిగింది. చిరంజీవి యశస్వినీ శ్లోకాలు మరియు ఆంగ్లంలో ఉపన్యసించి అందరిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉద్యోగ, వృత్తి, వ్యాపార మరియు ఇతర రంగాల్లో చాలా బిజీగా ఉంటున్నారని, దానివలన తీవ్ర ఒత్తిడికి గురైమానసిక ప్రశాంతత లేకుండా అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో ఆదివారం ఆనంద, ఆహ్లాదకర వాతావరణంలో అందరితో సరదాగా గడపాలని, అందువలన మనస్సు ఉత్తేజమై మనం ఎంతో సంతోషంగా, ఆనందంగా, ఆహ్లాదంగా జీవించవచ్చు అని, అలాగే మన ఆయుస్సును కూడా పెంచుకోగలం అని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వారు మనం ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ హ్యాపీ సండే కార్యక్రమంను ప్రారంభించారు అని చెప్పారు. కమీషనర్ గారు మాట్లాడుతూ ఈ హాపీ సండే ప్రోగ్రాం ప్రతి నెల రెండవ మరియు నాల్గవ ఆదివారం నాడు నిర్వహించబడుతుంది అని, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమం బొబ్బిలి పురప్రజలు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు, ఉద్యోగులు, విద్యార్థులు మరియు ఇతరులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్ రామలక్ష్మి, 6వ వార్డు కౌన్సిలర్ (టీడీపీ టౌన్ ప్రెసిడెంట్) గెంబలి శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది మరియు పట్టణ పుర ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత, నేరాల నియంత్రణే లక్ష్యం : బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** ప్రజల భద్రత నేరాలు నియంత్రణే లక్ష్యంగా "కార్డెన్ అండ్ సెర్చ్" ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి తెలిపారు. ఆదివారం పెదమానాపురం పోలీస్ స్టేషన్ వద్ద పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలిపారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో ,బొబ్బిలిలో తారకరామా కాలనీ, పెదమాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంగిలాపల్లి గ్రామంలో ఆదివారం పోలీస్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. బొబ్బిలి, గజపతినగరం సర్కిల్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది సుమారు వందమంది బృందాలుగా ఏర్పడి ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించడంతోపాటు, వారి ముద్రలను ఎంఎన్‌సిడి పరికరాలతో తనిఖీలు చేయడం జరిగింద న్నారు. ఈ తనిఖీల్లో రికార్డులు సక్రమంగా లేని 25 ద్విచక్ర వాహనాలను స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరిన్ని ప్రాంతాలలో ఇటువంటి ఆపరేషన్ అకస్మాత్తుగా నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ ఆకస్మిక దాడులలో బొబ్బిలి ,గజపతినగరం సిఐలు కే.నారాయణ రావు, జిఏవి రమణ, బొబ్బిలి, బాడంగి, తెర్లాం, రాంబద్రపురం,బొండపల్లి, ఆంద్ర, పెదమనాపురం ఎస్సైలు, రమేష్, తారకేశ్వరరావు, సాగర్ బాబు, వి ప్రసాద్, మహేష్, సీతారాం, జయంతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

### ప్రతిష్ఠా మహోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీ నాయన





**తెర్లాం, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్) :** ఈ నెల 20 నుంచి ప్రారంభమైన కాగాం పైడితల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్స వాలు ఆదివారంతో ముగిశాయి. ఆలయ అర్చకులు పండిత శ్రీమాన్ మందశాయి విశ్వనాథ్ శర్మ వారి అధ్వర్యంలో అమ్మవారి విగ్రహన్ని ప్రతిష్టించి శిఖర కలశాన్ని ప్రతిష్ఠాపన విజయ వంతం గా నిర్వహిం చారు. ఆలయ నిర్మాణ కర్త కాగాం వరహా నరసింహ పట్నాయక్ కుటుంబ సభ్యులు చే హోమం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి యంత్ర విగ్రహ శిఖర కలశ ప్రతిష్ఠా జీవ కలాన్యాసం దేను దర్శనం పూర్ణాహుతి మహా సంప్రోక్షణ మహదా స్వీరవచనం వంటి పూజలను తిలకించారు. అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కొబ్బరికాయలతోనూ పసుపు కుంకుమల తోను తమ ఇష్టమైన ఆరాధ్య దేవత అమ్మవారిని ఘనంగా పూజించే అమ్మ వారి కృపకు పాత్రులు అయ్యారు. అంగరంగ వైభవంగా అమ్మవారి పూజలు ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు మందు గుండా సామాగ్రి కాల్పులు మధ్య అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగింది. కాగాం పాములవలస మాదంభట్లవలస పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొని అమ్మవారి ఆలయ ప్రతిష్ట ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసి అందరిని సంతృప్తి పరిచారు. మునిపేన్నడు జరిగిన రీతిలో పైడితల్లి అమ్మవారి ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించేందుకు దూర ప్రాంతాల నుంచి భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయ్యి పునీతులయ్యారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ తీర్ధ మహోత్సవం



**లక్క వరపు కోట ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్) :** మండలం లోని రంగరాయపురం గ్రామం లో విశాఖ అరకు ప్రధాన రహదారి పైన గల శ్రీ అభయాంజనేయ తీర్ధ మహోత్సవం ఆలయ ధర్మ కర్త దివంగత పిల్లా సన్ని బాబు కుమారుడు పిల్లా గోవింద రావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది సాయంత్రం జరిగిన తీర్ధం లో భారీ బాణాసంచా వెలిగించడంతో పాటు డాన్స్ బాబీ డాన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పిల్లా నర్సమ్మ దొర కరెడ్ల సీతప్ప కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యా రంగ, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలపై ఎమ్మెల్యే బేబినాయనకి వినతి పత్రం



**బొబ్బిలి, ఫిబ్రవరి 33: మేజర్ న్యూస్ :** వివిధ విద్యా రంగ సమస్యలు, ఉపాధ్యాయుల ఆర్థికపరమైన సమస్యలను గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యుల వారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించమని కోరుతూ స్థానిక బొబ్బిలి శాసనసభ్యులు శ్రీ ఆర్ వి ఎస్ కే రంగారావు (బేబీ నాయన) కి ఏపిటిఎఫ్ బాధ్యులు, కార్యకర్తలు ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే వారి క్యాంపు కార్యాలయంలో కలిసిన ఏపీటీఎఫ్ (1938) సంఘ బాధ్యులను కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యా రంగ మరియు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సేవ , ఆర్థికపరమైన సమస్యల పట్ల తమకు అవగాహన ఉన్నదని, వాటిని ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ప్రస్తావించి, తద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యుల వారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులో మడక బలరామ్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి వెంకట నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గంట సత్యనారాయణ, సిహెచ్ రామారావు, జిల్లా కార్యదర్శి కె.సత్యారావు, తెర్లాం మండల ప్రధాన కార్యదర్శి కె. జి.గోపాల నాయుడు, బొబ్బిలి మండల ప్రధాన కార్యదర్శి బి. సుధాకర రావు, మరియు బొబ్బిలి నియోజక వర్గ పరిధిలోని బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల్లో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

### రూ.1.25 కోట్ల రూపాయలు మంజూరు

**పాచిపెంట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండలంలో పలు రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మాణం కోసం ప్రభుత్వం 1 కోటి 25 లక్షల రూపాయలు మంజూరు చేసింది. దానిలో భాగంగా కొటికి పెంట పంచాయతీ కొత్తవలస గ్రామంలో రహదారులు,కాలువలు నిర్మాణం కోసం సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. పనులు త్వరిత గతిన జరగాలని సంబందిత గుత్తే దార్లు కు సూచించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం కు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, పెద్దగెడ్డ నీటిసంఘము ఉప అధ్యక్షులు మతల బలరాం, కేసలి కోపరేటివ్ అధ్యక్షులు మాదిరెడ్డి మజ్జరావు తదితరులు హాజరయ్యారు.

# చిన్నారులుకు ఆశీర్వాదాలు అందించిన మాజీ డిప్యూటీ సీఎం

### శుభాకార్యాలకు హాజరైన రాజన్న దొర



**పాచిపెంట, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** ఆయన అడుగుపడితే ఆ ఇంట ఆనందం. సాలూరు నియోజకవర్గం లో ఆయనకు ప్రతీ ఒక్కరూ శుభకార్యాలకు ఆహ్వానం పలుకుతారు. ఆయన చల్లని దీవెనలు అందించాలని కోరుకుంటారు. ఆయన మరెవరో కాదు. ఆయనే అందరి వాడు మన మాజీ డిప్యూటీ సీఎం పి రాజన్న దొర. ఆదివారం నాడు సాలూరు, పాచిపెంట మండలాల్లో పలు శుభకార్యాలకు హాజరయ్యారు. చిన్నారులుకు ఆశీర్వాదం అందించారు. పాచిపెంటలో జరిగిన బూర గంగరాజు అమ్మాయి రజస్వల విందుకు హాజరైన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర చి.గౌతిమిని ఆశీర్వదించారు. అలాగే మరో శుభాకార్యం పాచిపెంట మండలం మిర్తివలస లో జరిగిన వైసీపీ కార్యకర్త గొర్లె ఈశ్వరరావు కుమార్తె రజస్వల శుభకార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండలం వైసీపీ నాయకులు,పెద్దిబాబు, మాజీ సర్పంచ్ నారాయణ రావు, సలాది అప్పలనాయుడు,కార్యకర్తలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ టీడీపీ కమిటీలకు మోక్షం ఎప్పుడో?

### - నిరుత్సాహంలో టీడీపీ కేడర్

**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గంలో టీడీపీ కమిటీలు ఇంత వరకు ఏర్పాటు కాకపోవడంతో టీడీపీ శ్రేణులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అయితే రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పాల కొండ తప్పా అన్ని చోట్ల టీడీపీ కమిటీలు పూర్తి అయ్యాయి. పాలకొండలో మాత్రం నేడు.. రేపు కమిటీలు ప్రకటన జరుగుతుందన్న ఆశతో ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పాలకొండ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే ఉండటం, దాంతో పాటు టీడీపీలో వర్గాలు చోటుచేసుకోవడం క్లిష్ట పరిస్థితి ఏర్పడిందని సర్వత్ర వినిపిస్తోంది. దాంతోపాటు పాలకొండ నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి టీడీపీలో వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడంలో విఫలమయ్యారని సర్వత్ర చర్చించుకుంటున్నారు. పాలకొండ నియోజకవర్గంలో నాలుగు మండలాలు కమిటీలు, పాలకొండ, వీరఘట్టం పట్టణ కమిటీలతోపాటు పిఏసిఎస్ సంఘాలు కమిటీలు కూడా ఇంత వరకు నియమించలేకపోయారు. దీంతో పాలకొండ నియోజకవర్గంలో ఎవరికి వారే తమ వర్గం వారికి కమిటీలో చోటు దక్కు తోందని బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. మహనాడు ముందు నుంచే పలు దఫాలగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జ్ తీరుపై ఓ వర్గ భగ్గమంది. దీంతో పార్టీ పరిశీలికులగా వచ్చిన వారు చేతులేత్తేశారు. తరువాత కూడా గ్రామ, వార్డు, మండల కమిటీలు నియమకంపై పెద్ద స్థాయిలో కసరత్తు జరిగింది. ఈ విషయంలో వర్గ పోరును ఎక్కడ సమన్వయం చేయలేకపోతున్నారు. ఓ వర్గం భూదేవీ తీరును సందర్భం దొరికిన ప్రతిసారీ ఎండగడుతున్నారు. ఈ సందర్భంలో అసంతృప్తి వాదులను తృప్తి పర్చటంలో ఇన్‌చార్జ్ తీసుకుంటున్న చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి. బహిరంగంగానే వర్గపోరు మద్దుతు తెలుపుతున్నారని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికి నియోజకవర్గం లో కమిటీ లు ఏర్పకపోవడం తో టిడిపి కార్యకర్తలలో నిరుత్సాహం బహిరంగానే వినబడుతుంది. రానున్న రోజులలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండంతో కేడర్‌లో అసంతృప్తి వెళు విరుస్తుంది.అయితే టిడిపి నాయుకులు వర్గాలగా అమరావతి చేరుకొని రాష్ట్ర నాయుకులు ను కలిసి తమ పదవులు కోసం వేడుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర టిడిపి అధిష్టానం పాలకొండ నియోజకవర్గం పై దృష్టి సారించి కమిటీ లను ప్రకటించి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయుకులలో ఉత్సాహం నింపాలని పలువురు కోరుతున్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటల పోటీలు

### చదవడం మాకిష్టం కార్యక్రమం

### గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూదనరావు...



గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్య క్రమంను నిర్వహించారు.ఈసంద ర్భంగా చదవడం మాకిష్టం కార్య క్రమంతో పాటు విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు.అనంత రం శాఖా గ్రంథాలయం నిర్వాహ కులు నల్ల మధుసూదనరావు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో విద్యా ర్థులకు ఉపయోగపడే పలురకాల పుస్తకాలు ఉన్నాయని వీటిని చదువుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నా రు.గ్రంథాలయములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వ హిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించడంతో పాటు విద్యా ర్థులకు ఆటలపోటీలు తోపాటు చదువుపై ఆసక్తి కలిగిం చేలా పలు కార్యక్రమాలు నిర్వహిం చడం జరిగిందన్నారు.చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధు సూదనరావు తెలిపారు.ఈకార్యక్ర మంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం : ఎలక్ట్రికల్ ఏఈ బడే శ్రీనివాస నాయుడు

### ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సరఫరా నిలుపుదల



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె గోపాలరావు నాయుడు ఆదేశాల మేరకు నాగూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మెంటినెన్స్ పనులు కారణంగా సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగు తుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీని వాసనాయుడు ఆదివారం తెలిపారు. నాగూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల పరిధిలోని విద్యుత్ లైన్ లకు ఆనుకుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతుందన్నారు. నాగూరు గ్రామం తో పాటు చిలకాం, పిట్టలమెట్ట, రావివలస, దత్తివలస, సంతోషపురం, తోటపల్లి, నందివానివలస, పిట్టలమెట్ట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల అవుతుందన్నారు. మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలకు సోమవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. విద్యుత్తు లైన్‌ల పరిధిలో నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు వెల్లడిం చారు.నిర్వహణ పనులు కారణంగా ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగ దారులు ఈవిషయశీను గమనించాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాస నాయుడు తెలిపారు.

## త్వరితగతిన సిమెంటు రహదారుల నిర్మాణం పూర్తికి చర్యలు

### - నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్తిబాబు - నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలకాం గ్రామ పంచాయతీ పరిధిలో పలు చోట్ల సిమెంట్ రహదారుల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) తెలిపారు. మండల పరిధిలోని చిలకాం గ్రామంలో ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.చిలకాం గ్రామ పంచా యతీలో సిమెంట్ రహదారులు నిర్మాణం నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందని అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపీటీసీ సభ్య లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా చిలకాం గ్రామ పంచాయ తీలోని పలు వీధులలో సిమెంట్ రహదారు ల నిర్మాణము నిమిత్తం నిధులు మంజూరు చేయాలని గడిచిన కొద్ది నెల క్రితం కురుపాం నియోజకవ ర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిని కోరడం జరిగిందన్నా రు.ఈమేరకు మహా త్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందన్నారు.గ్రామంలోని పాత మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాల నుంచి ద్వారపురెడ్డి దశరథ ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం ఆరు లక్షల రూపాయలు, వై శాంతనాయుడు ఇంటి నుంచి దాలమ్మ ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమి త్తం 4 లక్షల 90 వేల రూపాయలు, అదే విధంగా చిలకాం గ్రామంలోని బీసీ కాలనీలో సిమెం టు రహదారి నిర్మాణంకు 6 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నా రు.ఇదే పంచాయతీ పరిధిలోని కారివలస గ్రామంలో సిమ్మెంటు రహదారి నిర్మాణం నిమిత్తం 9 లక్షల 80 వేల రూపా యలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.చిలకాం గ్రామ పంచాయతీలోని ఆయా వీధులలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరిన మీదట కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నిధులు మంజూరు చేయడం పట్ల అరుకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) కృతజ్ఞతలు తెలియ జేశారు.ప్రస్తుతం సిమెంట్ రహదారు ల నిర్మాణాలకు సంబంధించి నిధులు మంజూరైన మేరకు పనులు త్వరితగతిన పూర్తి చేయనున్నా మని ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) స్పష్టం చేశారు.

## సిమెంట్ రహదారులు, పక్కా కాలువల నిర్మాణాలు ప్రారంభం

### - ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి - అక్కేన మధు, నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్ :** మండలంలో పలు గ్రామాల రహదారుల అభివృద్ధి నిమిత్తం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో సిమెంట్ రహదారులు,పక్కా కాలు వల నిర్మాణాల పనులు అయ్యా యని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబా బు)లు వెల్లడించారు. మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో ఆదివారం ఎంపీపీ రామారావుతో పాటు రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరే షన్ డైరెక్టర్ అక్కేన మధు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు స్థానిక విలేకరులతో మాట్లాడారు.మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయ తీలలో రహదారులు పూర్తిస్థాయిలో మరమ్మతులు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయమును కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.

ఈమేరకు మరమ్మతులకు గురైన రహదారులను తారు రోడ్లు నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు అయ్యే లా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపిం చడం జరిగిందన్నారు.ఈనేపథ్యంలో ప్రస్తుతం తారు రోడ్ల నిర్మాణం నిమి త్తం ప్రస్తుతం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్దూరు గ్రామం నుంచి బురద వెంకటాపురం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణం నిమిత్తం రెండు కోట్ల 50 లక్షల రూపాయలు, అదేవిధంగా పార్వపురం శ్రీకాకుళం ప్రధాన రహదారి నుంచి చిలకాం గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణ నిమిత్తం 96 లక్షల రూపాయలు, కొంకడివరం గ్రామానికి తారు రోడ్డు రహదారి నిర్మాణ నిమి త్తం కోటి రూపాయలు ఆర్ అండ్ బి రహదారి నుంచి సన్యాసిరాజుపేట గ్రామం వరకు తారు రోడ్డు రహదారి నిర్మాణం నిమిత్తం కోటి పది లక్షల రూపాయలు నిధులు మంజూరు య్యాయని ఎంపీపీ రామారావు, అక్కేన మధు, అంబటి రాంబాబు లు వెల్లడించారు.అదే విధంగా పి ఎం జన్ మాన్ పథకం కింద చినగుడబ పంచాయతీ పరిధిలోని గదబవలస గ్రామానికి వెళ్లే రహదారి అభివృద్ధి నిమిత్తం 42 లక్షల రూపా యలు నిధులు మంజూరు కాగా శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమలవానివలస గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం కోటి ఎనిమిది లక్షల రూపాయల నిధులు మంజూ రు అయ్యాయని పేర్కొ న్నారు.మండల పరిధిలోని ఆయా గ్రామాలలో తారు రోడ్డు రహదారు ల నిర్మాణం నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసేందుకు కృషి చేసిన కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఎంపీపీ ఉరిటి రామా రావుతోపాటు, రాష్ట్ర కొప్పల కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు)లు కృతజ్ఞ తలు తెలిపారు.

# వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది



**హుకుంపేట. ఫిబ్రవరి 22(సూర్య.. మేజర్ న్యూస్):**వివిధ కారణాల చేత పోలీసులు వెహికల్స్ని సీజ్ చేస్తారు. అలా ఏళ్ల తరబడి సీజ్ చేసిన వెహికల్స్ ఎవరూ క్లైమ్ చేసుకోకపోతే అవి అలాగే ఉండి తుప్పు పట్టి పాడైపోయే స్థితికి చేరుకుంటాయి. అయితే వేలం వేసే ముందు దానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. పలానా పలానా ప్రాంతాల్లో వివిధ కారణాల చేత సీజ్ చేసినవివికారణాల చేత పోలీసులు వెహికల్స్ని సీజ్ చేస్తారు. అలా ఏళ్ల తరబడి సీజ్ చేసిన వెహికల్స్ ఎవరూ క్లైమ్ చేసుకోకపోతే అవి అలాగే ఉండి తుప్పు పట్టి పాడైపోయే స్థితికి చేరుకుంటాయి. అయితే వేలం వేసే ముందు దానికి ఒక ప్రొసీజర్ ఉంటుంది. పలానా పలానా ప్రాంతాల్లో వివిధ కారణాల చేత సీజ్ చేసిన వెహికల్స్ పోలీసులు వేలం వేయాలని నిర్ణయం చేసినట్లు మొదట ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తారు. అందులో ఎవరైనా తమ వాహనాలు ఉన్నాయని బావిస్తే సంబంధిత వెహికల్స్ పోలీసులు వేలం వేయాలని నిర్ణయం చేసినట్లు మొదట ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తారు. అందులో ఎవరైనా తమ వాహనాలు ఉన్నాయని బావిస్తే సంబంధిత డాక్యుమెంట్స్ తీసుకొని బండి ఓనర్ పోలీసులను సంప్రదించవలసి ఉంటుంది. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ జరిగిన తర్వాత అన్నీ సరిగా ఉన్నాయని బావిస్తే వాహనాలను ఓనర్ కి చేసుకొనేందుకు అవకాశం ఉంటుంది. ఒకసారి ఆరు నెలలు సమయం గడిచిపోయిన తర్వాత ఆ వాహనాలను అన్ క్లయిమెండ్ వెహికల్స్ గా గుర్తించిన ప్రభుత్వం వేలం వేస్తుంది. బండి కండిషన్ నీ బట్టి వాహనాల ధర నిర్ణయించబడుతుంది. కానీ ఓవరాల్గా అతి తక్కువ రేట్ కి వాహనాలు దక్కించుకోవచ్చు. అయితే కొన్ని వాహనాల కండిషన్ బాగుండి చిన్న చిన్న రిపేర్ల తో వాడుకునే అవకాశం ఉన్న కొన్ని వాహనాలు పూర్తిగా విరిగిపోయి తుప్పు పట్టి కేవలం శ్రప్పు మాత్రమే పనికి వచ్చే కండిషన్లో ఉంటాయి. అయినా కూడా అలాంటి వాహనాలను కొనుగోలు చేసి అందులోని విడిభాగాలను తీసి మార్కెట్లో తిరిగి అప్పగిస్తారు. అయితేచేసుకొనేందుకు అవకాశం ఉంటుంది. ఒకసారి ఆరు నెలలు సమయం గడిచిపోయిన తర్వాత ఆ వాహనాలను అన్ క్లయిమెండ్ వెహికల్స్ గా గుర్తించిన ప్రభుత్వం వేలం వేస్తుంది. బండి కండిషన్ నీ బట్టి వాహనాల ధర నిర్ణయించబడుతుంది. కానీ ఓవరాల్గా అతి తక్కువ రేట్ కి వాహనాలు దక్కించుకోవచ్చు. అయితే కొన్ని వాహనాల కండిషన్ బాగుండి చిన్న చిన్న రిపేర్ల తో వాడుకునే అవకాశం ఉన్న కొన్ని వాహనాలు పూర్తిగా విరిగిపోయి తుప్పు పట్టి కేవలం శ్రప్పు మాత్రమే పనికి వచ్చే కండిషన్లో ఉంటాయి. అయినా కూడా అలాంటి వాహనాలనుఅల్లూరి జిల్లా పరిధిలో వివిధ పోలీస్టేషన్లలో సీజ్ చేసిన వాహనాలను చాలా ఉన్నా ఎప్పుడో వేలం వేస్తారు. ఒక వేల అందులో వెహికల్స్ కు సంబంధించిన ఓనర్స్ ఎవరైనా ప్లాన్ చేయాలి అనుకుంటే ఆరు నెలల లోపుగా ఒరిజినల్స్ డాక్యుమెంట్స్ తొ వెళ్ళాలి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకొని సీజ్ వాహనాలు వేలం వేస్తే ప్రభుత్వనికి ఆదాయం వస్తుంది. కొనుగోలు చేసి అల్లూరి జిల్లా పరిధిలో వివిధ పోలీస్టేషన్లలో సీజ్ చేసిన వాహనాలను చాలా ఉన్నా ఎప్పుడో వేలం వేస్తారు. ఒక వేల అందులో వెహికల్స్ కు సంబంధించిన ఓనర్స్ ఎవరైనా ప్లాన్ చేయాలి అనుకుంటే ఆరు నెలల లోపుగా ఒరిజినల్స్ డాక్యుమెంట్స్ తొ వెళ్ళాలి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఆ శాఖ అధికారులు చర్యలు తీసుకొని సీజ్ వాహనాలు వేలం వేస్తే ప్రభుత్వనికి ఆదాయం వస్తుంది.

# వాహనాలు ఉన్నవారికి గుడ్ న్యూస్ ఇకపై క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులు ఇస్తారు




**హుకుంపేట. ఫిబ్రవరి.22 (మేజర్ న్యూస్):**ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ వాహనదారులకు ఊరట కలిగించేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆర్సీ (వెహికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ )డ్రైవింగ్ లైసెన్సును స్మార్ట్గా ఇవ్వాలని ప్లాన్ చేస్తుంది. కొత్తగా జారీచేసే స్మార్ట్ కార్డుల్ని క్యూఆర్ కోడ్తో ఉండేలా ప్లాన్ చేసింది. 2024అక్టోబర్ నుంచి రవాణాశాఖ దగ్గర పెండింగ్లో ఉన్న అన్ని కార్డుల్ని జారీ చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ రోజూ 8వేల వరకు ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్స్ కార్డ్స్ అవసరం. ఈ కార్డుల్ని తయారు చేసి పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా పంపించేందుకు రవాణాశాఖ ఛార్జిలను వసూలు చేస్తోంది. ఒక్కో కార్డుకు మొత్తం రూ. 235వసూలు చేస్తున్నారు. ఇందులో కార్డుకు రూ. 200,పోస్టల్ చార్జీలకు రూ. 35గత ప్రభుత్వ హయాంలో స్మార్ట్ కార్డుల్ని జారీ చేసినా.. మధ్య, మధ్యలో కాంట్రాక్టర్ ఆపేసారు.. కార్డులు పెండింగ్లో ఉండిపోయాయి 2023లో పూర్తిగా స్మార్ట్ కార్డుల్ని నిలిపి వేశారు.మళ్ళీ కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డుల్ని జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. 2024 అక్టోబర్ 1 నుంచి ఆర్సీలు, డ్రైవింగ్ లైసెన్సుకు సంబందించి ఈ స్మార్ట్ కార్డుల్ని జారీ చేయనుంది. ఈ మేరకు అవసరమైన ఫీజును వసూలు చేస్తున్నారు. అయితే కొద్దిరోజులు ఈ స్మార్ట్ కార్డ్స్ చిప్ లతో ఇవ్వాలా.. చిప్ లేకుండా ఇవ్వాలా అనే కన్ఫ్యూజన్ కూడా నడిచింది. అయితే చిప్ లేకుండా కార్డుల్ని ఇవ్వాలని నిర్ణయించారు. చిప్ ఉండే కార్డులతో పోలిస్తే ఈ క్యూఆర్ కోడ్ తో ఉండే కార్డులకు తక్కువ ఖర్చు అవుతుంది. కేవలం రూ. 72మాత్రమే ఖర్చు అవుతుంది.(పోస్టల్ ఫీజులతో కలిపి ).. అందుకే క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులకే మొగ్గు చూపారు.క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డుల్ని ప్రింట్ చేసి పోస్టులో పంపించే బాధ్యతను కాంట్రాక్టర్కే అప్పగించాలని నిర్ణయించారు. త్వరలోనే టెండర్లు కూడా పిలిచే అవకాశం ఉంది. కాంట్రాక్టు సంస్థ 2024 అక్టోబర్ 1నుంచి 2026 మార్చి నెలాఖరు వరకు మొత్తం 27లక్షల కార్డులు జారీ చేయాల్సి ఉంటుంది. 2023 ఆగష్టు నుంచి 2024 సెప్టెంబర్ వరకు 23 లక్షల కార్డులు జారీ చేయలేదు. అయితే వీరిలో ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకొని ఫీజు కడితే.. వారికి మాత్రమే ఈ క్యూఆర్ కోడ్ స్మార్ట్ కార్డులు జారీ చేస్తారు. మొత్తం మీద వాహనదారులకు రిలీఫ్ ఇస్తూ.. ఏపీ ప్రభుత్వం అర్సీలతో పాటుగా డ్రైవింగ్ లైసెన్సుల్ని కూడా క్యూ ఆర్ కోడ్ స్మార్ట్ కార్డు కార్డ్గా జారీ చేయనుంది.

## మాజీ సర్పంచ్ కమ్మకట్టు అప్పలరాజు రెడ్డి మృతి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ కమ్మకట్టు అప్పలరాజు రెడ్డి (76) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈయనకు భార్య సరోజినీ, కుమారులు పాండురంగా రెడ్డి, నరసింహ రెడ్డి, కృష్ణ రెడ్డిలు ఉన్నారు. బోయిన సోదరులు అయిన గోవిందరాజులు, రమేష్ లకు ఈయన అత్యంత సన్నిహితులుగా వ్యవహరించేవారు. గ్రామంలోనూ అందరితో కలివిడిగా ఉండే అప్పలరాజు రెడ్డి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అలాగే తెలుగుదేశం పార్టీలో పంచాయతీ స్థాయిలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఈయన మృతి పట్ల కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కింజరాపు అచ్చెన్నాయుడు, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, పి ఎ సి ఎస్ అధ్యక్షులు వెలమల విజయలక్ష్మి, కామేశ్వర రావు, తెలుగుదేశం నాయకులు కల్లి నాగయ్య రెడ్డి, లక్ష్మణ రెడ్డి, శివా రెడ్డి, కొత్తమ్మ తల్లి ఆలయ పాలక మండలి అధ్యక్షులు కోరాడ చిన గోవింద రావు తదితరులు మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గంజాయి మహమ్మారిపై అవగాహన




**అరకులోయ,ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గంజాయి మహమ్మారిపై ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు,వ్యాపారులు.గిరిజనులకు గ్రామీణ వికాస్ సంస్థ ఆదివారం అవగాహన కల్పించింది.ముందుగా ఆ సంస్థ అన్ని వర్గాల ప్రజలతో కలిసి గంజాయి మహమ్మారి పై అవగాహన ర్యాలీ నిర్వహించింది.ఈ కార్యక్రమం లో భాగంగా గ్రామీణ వికాస్ సంస్థ వ్యవస్థాపకుడు కిల్లో. వెంకటరావు మాట్లాడుతూ నేటి యువకులు గంజాయి మత్తులో పడి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్నారు. బంగారు భవిషత్తు కోసం ముందడుగు వేసే సమయంలో దిగజారి పోతుండడం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు.గంజాయి మత్తులో జీవితాలను నాశనం చేసుకోకుండా చదువు పట్ల దృష్టి కేంద్రీకరించాలని ఆయన సూచించారు.ప్రతి పౌరుడు గంజాయి పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. గంజాయి రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామీణ వికాస్ సంస్థ వ్యవస్థాపకుడు కిల్లో. వెంకట్రావు కోరారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు అల్ ది బెస్ట్:ఎమ్మెల్యే



**అరకులోయ,ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 23వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎమ్మెల్యే విద్యార్థినీ,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ ఆదివారం ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సిద్ధంగా ఉన్నా విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ పరీక్షలు మీ భవిష్యత్తుకు బంగారు బాటలని అన్నారు. ఒత్తిడి వంటివి లేకుండా పరీక్షలు రాసి మంచి గుర్తింపు, మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## వైద్య విద్య పట్టాను అందుకున్న డాక్టర్ పూజారి



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**మండలంలోని పెద హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన డాక్టర్ పూజారి తారక్ సత్య తేజ ప్రసాద్ వైద్య విద్యా (ఎం బి బి ఎస్) పూర్తి చేసి, యూనివర్సిటీ ఉన్నతాధికారుల చేతుల మీదుగా డాక్టర్ పట్టాను తీసుకున్నారు. గన్నవరం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో విద్యను అభ్యసించారు. ఈయన తండ్రి సత్యన్నారాయణ వ్యవసాయ శాఖలో అధికారిగా, తల్లి శైలజ తెలుగుదేశం పార్టీ టెక్కలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలిగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ కింజరాపు అచ్చెన్నాయుడు, వారి గ్రామస్తులు డాక్టర్ పూజారినీ అభినందించారు.

## మెళియాపుట్టి ఎస్ఐగా మహమ్మద్ అమీర్ ఆలీ



**మెళియాపుట్టి. ఫిబ్రవరి 22. మేజర్ న్యూస్ :**మెళియాపుట్టి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా మహమ్మద్అమీర్ ఆలీ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ అమీర్ అలీ మాట్లాడుతూ ...మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, నేరాల నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. మెళియాపుట్టి ఎస్సైగా పనిచేసిన రమేష్ బాబు శ్రీకాకుళం విఆర్ కి బదిలీ పై వెళ్ళారు.

## అరకులోయ పోలీస్ స్టేషన్ తనిఖీ



**అరకులోయ,ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**అరకులోయ పోలీస్ స్టేషన్ ను పాడేరు డి.ఎస్.పి. అభిషేక్ ఆదివారం తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాడేరు డి.ఎస్.పి.అభిషేక్ మాట్లాడుతూ గత కొంతకాలం నుంచి పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి,స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావులను ఆదేశించారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.అరకులోయ పోలీస్ సర్కిల్ పరిధిలోని అనంతగిరి,డుంబ్రిగుడ, అరకులోయ పోలీస్ స్టేషన్లకు చెందిన గ్రామాల్లో గంజాయిని పండించడం,రవాణా చేయడం వంటి వాటిని పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.పోలీస్ సిబ్బంది విధివిధానాలపై పాడేరు డి. ఎస్.పి.అభిషేక్ ఆరా తీసి పలు సూచనలు చేశారు.

## సీఆర్పీఎఫ్ జవాన్ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నరసన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్** :నరసన్నపేట మండలం, చిక్కాలవలస గ్రామానికి చెందిన కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (జవాన్) జవాన్ దంత అమృత్ కుమార్ (41) విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటుతో అకాల మరణం చెందడంతో పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , సర్పంచ్ ముంజి శ్రీరాములు , రంగనాయకులు , గొట్ట ధర్మ నాయకులు, కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రావు ఆశయాలు నెరవేరుద్దాం



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**మండల కేంద్రంలో జరిగిన దివంగత నేత, సీనియర్ పార్లమెంటేరియన్, జిల్లా అభివృద్ధి స్ఫూర్తి ప్రదాత,రైతు జన బాంధవుడు , బావితరాలకు ఆదర్శమూర్తి కీ.శే బొడ్డేపల్లి రాజగోపాల రావు 34వ వర్ధంతి సందర్భంగా టెక్కలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ రాజగోపాల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని కోరారు.స్థానిక ప్రముఖ వైద్యులు డాక్టర్ కవిటి గోపాల కృష్ణ విగ్రహం చుట్టూ ఐరన్ గ్రిల్ ఫెన్సింగ్ తో స్మృతి వనం ఏర్పాటు చేయడానికి అయ్యే పూర్తి ఖర్చులు పెట్టడానికి ముందుకు వచ్చి బి.ఆర్ పై తనకున్న అమితమైన ప్రేమాభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రోణంకి ఉమా మల్లయ్య , సంపతిరావు హేమసుందరరరాజు, నూక సత్యరాజ్, మండల ఉపాధ్యక్షులు దుక్క.రామకృష్ణ, స్థానిక సర్పంచ్ కాళ్ళ.సంజీవరావు,కల్లి.విశ్వనాథరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ గీసిన బొమ్మ



**పలాస, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:**అమ్మ గీసిన బొమ్మలా ఉంటారు కవలలు..ఒకే పోలిక..ఒకే డ్రెస్.. అచ్చంగా ఒకరిని చూస్తే మరొకరిని చూసినట్లుగా కనిపిస్తారు కవలలు.జిరాక్స్ లను పోలి ఉండే కవలలు గురించి ఎన్నో అంశాల్ని పోల్చి చెప్పుకోవచ్చు.తల్లి గర్భంలో ఒకేసారి,ఒకే రూపంతో మొదలై క్షణాల వ్యవధిలో బయట ప్రపంచానికి పరిచయం అవుతారు కవలలు.ఒకే ముఖ కవళికతో అందరిని అమితంగా ఆకట్టుకోవడం కవలల ప్రత్యేకత.ఆ ముద్దులొలికే పసికందులు చూడగానే చూపరులకు కూడా మనసు నిండిపోయినంత ఆనందం.వారి పేర్లను కూడా దాదాపు ఒకేలా పెట్టడం పరిపాటిగా మారింది.సృష్టిలో ఎన్నో వింతలు,అద్భుతాల లో కూడా కవలల జననం కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు. బాగా తెలిసిన వారు తప్ప కవలలను పోల్చుకోవడం కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. ఫలదీకరణ సమయంలో వచ్చే మార్పుల కారణంగా కవలల జననం సంభవిస్తుందని వైద్య నిపుణులు చెబుతుంటారు.కవలల దినోత్సవాన్ని పోలాండ్ దేశస్తులు 1976లో మొట్టమొదటిగా నిర్వహించారు.ఆ దేశంలో కవలలు కవలలనే పెళ్లాడి మళ్లీ కవలలకే జన్మనిచ్చారు.ఆ కవలలు దురదృష్టవశాత్తు ఒకేరోజు మరణించడంతో వారికి గుర్తుగా ప్రతి ఏటా ఫిబ్రవరి 22న అంతర్జాతీయ కవలల దినోత్సవం జరపడం పరిపాటిగా మారింది. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కాశీబుగ్గ పూజారి వీధి చెందిన హనుమంతు అనిల్ కుమార్,దివ్యశ్రీ ల కుమార్తెలు అయిన చిరశ్వి, చిన్విత కూడా ఏ పని చేసినా ఒక్కటిగా చేస్తారు.వారి అభిరుచులు కూడా ఒకే రకంగా ఉంటాయి.వారు ఒకే రూపు దుస్తులు ధరిస్తే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కూడా పోల్చుకోలేని పరిస్థితి విడ్డూరంగా చెప్పుకోవచ్చు. వారికి అనారోగ్యం సంభవించిన ఒకేసారి జరగడం,అలాగే వారి బ్లడ్ గ్రూప్ కూడా ఒక్కటి కావడం విశేషం.


## ఘనంగా మాజీ మంత్రి అప్పలరాజు జన్మదిన వేడుకలు



**పలాస, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ మంత్రి పలాస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ శ్రీధర్ అప్పలరాజు జన్మదిన వేడుకలు కాశీబుగ్గలో ఘనంగా జరిగాయి.స్థానిక ప్రగతి భవన్ లో వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో సీదిరి అప్పలరాజు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.అప్పలరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి ఆనఝుదాన్ని పంచుకున్నారు. అనంతరం పలు ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు,శిష్టి గోపి,పైల వెంకటరావు (చిట్టి) బమ్మిడి దుర్యోధన రావు,దువ్వాడ రవి కుమార్,బెల్లాల శ్రీనివాసరావు,పప్పల ప్రసాద్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**- పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ నరసింహ**



**నరసన్నపేట ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పై వైయస్ఆర్సీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పొందర, కూరాకుల కార్పొరేషన్ చైర్మన్ దామోదర్ నరసింహలు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన స్వగృహంలో మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర శాసనసభలో పలుమార్లు ప్రస్తావిస్తూ అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను సమకూరుస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే చేస్తున్న ప్రయత్నానికి నియోజకవర్గ ప్రజలు అందరూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులకు అది కనిపించకపోవడం విడ్డూరమని వ్యాఖ్యానించారు. నాడు- నేడు పనుల పేరుతో గత ప్రభుత్వం చేసిన అవినీతి అందరికీ తెలిసిందేనని, పాఠశాల వ్యవస్థను విద్యావ్యవస్థను తీవ్రంగా నష్టపరిచి ప్రభుత్వ ఉపాధ్యాయులను వేధించిన ఘటనలు అందరికీ తెలుసని అన్నారు. నియోజకవర్గంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న పాఠశాలల భవనాలను పునర్ నిర్మించాలని శాసనసభ ద్వారా ఎమ్మెల్యే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం పట్ల వైసీపీ నాయకులు ఆక్షేపణ తెలియజేయడం వారి వ్యవహార శైలికి నిదర్శనమని దామోదర నరసింహలు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్కసారైనా శాసనసభలో సమస్యలను ప్రస్తావించారా? అని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని, కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలుపరుస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తుందని దామోదర్ నరసింహలు అన్నారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పై వైయస్సార్సీపి నియోజకవర్గ నాయకులు చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన ఆదివారం డిమాండ్ చేశారు.

## భగవన్నామములన్నీ మంత్రములే..!



**- 4వ రోజు ప్రవచన యజ్ఞంలో సామవేదం షణ్ముఖ శర్మ**

**విశాఖపట్నం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 22:**భగవన్నామముల్నీ మంత్రములేనని ప్రవచనవిరించి, వాగ్దేవీ వరపుత్ర సామవేదం షణ్ముఖ శర్మ అన్నారు. ఋషి పీఠం, సత్సంగం, విశాఖపట్నం ఆధ్వర్యాన ఎంవీపీ కాలనీ, సెక్టార్ 6, శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన ఎబీసీ పార్కులో 14 రోజుల శ్రీమద్భాగవవ ప్రవచన యజ్ఞం నాలుగో రోజైన ఆదివారం సాయంత్రం ఆయన ప్రవచిస్తూ పూజవల్ల ద్రవ్యం, దేహం రెండూ శుద్ధమవుతాయని కళ్లు మూసినా తెరచినా భగవత్ స్పృహ జారిపోకూడదని హితోపదేశం చేశారు. భార్య, భర్తల మనః స్థితినిబట్టి సత్ సంతాన ప్రాప్తం కలుగతుందన్నారు. గృహస్తు వైరాగ్యవంతుడైతే కామ్య కర్మల్ని విడిచిపెట్టాలన్నారు. కోరికలు ధర్మబద్ధమైనవై ఉండాలి. ధర్మబద్ధమైనవి సత్కర్మలు అని వివరించారు. యజ్ఞం చేతలనే ఇంద్రియములు పనిచేస్తాయి, సంపదలు కలుగుతాయి. యజ్ఞం అంటే భగవధారాధన అని సామవేదం ఉపదేశించారు. ఉన్నత పదవులన్నీ నారాయణుడు అనుగ్రహించేవే. అందరూ లక్ష్మీ కటాక్షం కోరుకుంటారు. లక్ష్మి మాత్రం నారాయణుడ్ని కోరకుంటుందన్నారు. నాలుగో రోజు శ్రీమద్భాగవత ప్రవచన మహాయజ్ఞంలో ఉద్ధానపాతుని ఇద్దరు సురుచి, సునీతి అని భార్యలు. వారిలో సునీతి కొడుకు ధృవుడు ఐదేళ్ల వయస్సులో తండ్రి తనను ఒడిలో కూర్చోబెట్టుకోకపోవడంతో తల్లి దగ్గర వాపోతాడు. తన తండ్రి కంటే, తాత కంటే ముల్లోకాల్లో ఎవరికీ లేని గొప్ప పదవి కావాలనే ఆలోచనతో తల్లిదగ్గరకు వెళతాడు. అప్పుడు తల్లి చెప్పిన మాటను ఉపదేశంగా తీసుకొని తపస్సుకు ఉపక్రమించగా ఆ తరుణంలోనే నారద మునీంద్రుడు ఎదురుపడి వాసుదేవ అనే మంత్రోపదేశం చేయగా యమునా తీరాన మధువనంలో తపస్సుకు ఉపక్రమించిన ధృవుడి పట్టుదలను భక్తులకు వివరించారు. తీర్థ భూమి, క్షేత్ర భూములకు వెళ్లి చేసే తపస్సు ఉపయోగాలు ఇందులో పేర్కొన్నారు. కపటం లేని మనస్సుతో భగవంతుడ్ని ఆరాధిస్తే భుక్తి లభిస్తుందని ధృవుడి ఏకాగ్రత రుజువు చేసిన ఇతివృత్తంలో భక్తులంతా పరవశించారు. లోకంలో కీర్తి కావాలంటే లోకేశ్వకుడి కాళ్ల పట్టుకోవాలని ప్రవచన సారాంశం. మనం ఊహించనదానికంటే గొప్పది ఇచ్చేవాడే భగవంతుడు. ధృవుడు తపస్సు ద్వారా తన తండ్రి వానప్రస్థంలోకి వెళుతూ రాజ్యపాలన ఇచ్చాడు. ఆ తర్వాత 36 వేల సంవత్సరాల రాజ్యపాలన చేసిన విషయం కథలోనీతి అంతా గ్రహించాలని ఆయన వివరించారు.

# కర్రి పార్వతమ్మకు నివాళి, అర్పించిన సీపీఎం నాయకులు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** సిపిఎం ,ఐద్వా వ సీనియర్ నాయకులు మూడవ వర్ధంతి సందర్భంగా తిమ్మరాజుపేట గ్రామంలో పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తిమ్మరాజుపేట శాఖ కార్యదర్శి సరగడం రామనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము ,సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో పుట్టి రైతులు, పేదలు, మహిళలు సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించారని ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని గ్రామీణ ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి ఉపాది పోగోడుతున్నదని రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల వలన పేదలు మరింత పేదలుగా మారుతున్నారని సమాజంలో అందరికీ సమాన అవకాశాలు అదే విధంగా ప్రజా పోరాటాలు నిర్వహించినప్పుడే పార్వతమ్మకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ రంగారావు, కర్రీ వెంకనాయుడు, రాజు ,వెలగా అచ్చయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మై హోమ్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధులతో స్కూల్ విద్యార్థి విద్యార్థునలకు బహుమతులు అందజేత



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా, యలమంచిలి మండలం, ములకలాపల్లి గ్రామం నందు గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) యాజమాన్యం వారు సి.ఎస్. ఆర్ నందు భాగంగా,యలమంచి మండలం పరిధిలో ప్రస్తుతం 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వారి 8,9 తరగతులలో చూపిన ప్రతిభ ఆధారంగా, ఏటికొప్పాక, పులపర్తి, పురుషోత్తపురం, రేగుపాలెం, యలమచిలి గర్ల్స్ హైస్కూల్, స్టేషన్ రోడ్ స్కూల్, గవర్నమెంట్ హైస్కూల్, కొత్తపేట స్కూల్, సోమలింగపాలెం, జంపపాలెం స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ప్రధమ బహుమతి 8,000/-, ద్వితీయ బహుమతి 6,000/-, తృతీయ బహుమతి గా 4,000/- చప్పున 10 స్కూల్స్ కి రూ 1,80,000/- చెక్కులు మరియు ప్రశంస పత్రాలు అందజేయడం జరిగినదని ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) ఎల్. శ్రీనివాసరావు, సి.ఎస్.ఓడి. వెంకటరావు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని తెలియజేసారు.

## పాటిపల్లి మోడల్ స్కూల్లో 6 వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

**: ప్రిన్సిపాల్ ఎస్ శ్రీలక్ష్మి**



**మునగపాక, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆన్లైన్లో 24/02 నుండి31/03 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ప్రిన్సిపాల్ ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు, స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దరఖాస్తు ఆన్లైన్ విధానం. ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని అన్నారు, ఓసి, బీసీ, ఈ డబ్ల్యూ ఎస్ =200/, ఎస్సీ, ఎస్టి, పీహెచ్, =125/ ప్రభుత్వ ఫీజు నిర్ణయించిందని, అన్నారు, స్టూడెంట్ స్టడీ సర్టిఫికెట్, ఆధార్, కులము, ఆదాయం, ధ్రువీకరణ పత్రంతో పాటు రెండు పాస్ ఫోటో లతో పాటు అప్లికేషన్ పూర్తయిన ఆన్లైన్ ఫారం ,మోడల్ స్కూలుకు అందజేయాలని అన్నారుతర్వాత 12/04/2026 ఏపీ మోడల్ స్కూల్ పాటిపల్లి నందు ఉదయం పది నుంచి 12 గంటల వరకు ఎగ్జామ్ వ్రాయడానికి హాజరుకావాలని అన్నారు, ఈ ఎంట్రన్స్ పరీక్షలలో సాధించిన మార్కులు, మరియు రిజర్వేషన్ల ద్వారా, నిబంధనల ప్రకారం సీట్లు కేటాయించబడతాయని, ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత గడువు 31/03/2026 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు.

# మార్చి 8న నూకాంబిక అమ్మవారి ఆలయం ప్రారంభోత్సవం

**: ఎమ్మెల్యే కొణతాల**



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు పూజిస్తున్నటువంటి నూకాంబిక అమ్మవారి దేవాలయం పునర్నిర్మాణ కార్యక్రమం పూర్తయి కలస స్థాపన వచ్చే నెల మార్చి 8వ తారీఖున ఉదయం 10:58 నిమిషాలకి ముహూర్తం నిర్ణయించారని మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఆలయ ప్రారంభోత్సవ విషయాలు తెలియజేసేందుకు ఆలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కొణతాల మాట్లాడుతూ ఈ నిర్మాణ కార్యక్రమం 2022లో మొదలై ఇప్పటివరకు 4 సంవత్సరాల్లో పూర్తయి ఈ ఏడాది కొత్త అమావాస్యకి అమ్మవారు అందరికీ దర్శనం ఇస్తారని, గత ఏడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పండుగగా ప్రకటించారని అన్నారు. ఈ ఏడాది కూడా ఆలయ ప్రారంభోత్సవానికి ముందుగా అందరి సహకారంతోను ప్రత్యేకంగా కమిటీ సభ్యులు, ప్రముఖుల సహాయ సహకారాలతో ఎంతో వైభవంగా ప్రతిష్టను కాపాడుతూ ఉత్తరాంధ్ర, ఈ ప్రాంత, అనకాపల్లి ప్రాంత పండుగ కలస స్థాపన, మూలవిరాట్ పూజా కార్యక్రమం జరుగుతాయని వీటిలో భాగంగా మార్చి 5వ తారీఖున మొదలై అమ్మవారి పడిష కళసల ఊరేగింపు కార్యక్రమం సాయంత్రం 4 గంటలకు ప్రారంభం కానున్నాయని తెలిపారు.మార్చి 6,7 తారీఖుల లో చండీయాగం ఇతర హోమ కార్యక్రమం జరుగుతుందని, మార్చి 8 తారీకు ఉదయం 10 :58 నిమిషాలకి పూర్ణాహుతో కలస స్థాపన జరగనుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ని ఉప ముఖ్యమంత్రి ని దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రి, ఇంచార్జి మంత్రి, ఉత్తరాంధ్ర శాసనసభ్యుల్ని ఆహ్వానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సంపూర్ణ సహకారాన్ని అందించి పూర్వవైభవాన్ని తీసుకొచ్చే విధంగా కార్యక్రమాలు యధావిదంగా పాల్గొనాలని తెలియజేశారు. ఇప్పటివరకు గర్భాలయ ప్రాంగణం అభివృద్ధి చేయడం జరిగిందని తర్వాత ప్రాంగణం చుట్టూ మార్పులు చేయాలని చుట్టూ కాంపౌండ్ వాల్ మరికొన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆలోచనతో ఉన్నామని దీని నిమిత్తం ప్రభుత్వానికి నివేదిక పంపామని, ప్రభుత్వ ఆమోదం తెలపగానే ఈ కార్యక్రమానికి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే కొణతాల తెలియజేశారు. అనంతరం నూకాంబిక అమ్మవారి దేవస్థానం పునః ప్రతిష్ట రాజగోపుర ప్రతిష్ట మరియు మహాసంప్రోక్షణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించి అమ్మవారి రధాన్ని ప్రారంభించారు.

## కొండకర్ల గ్రామంలో ఇసరపు వారి సేవా గరిడి చిన్న ఎద్దు అనారోగ్యంతో మృతి



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామంలో ఇసరపు వారి సేవ గరిడి చిన్న ఎద్దు అనారోగ్యంతో మృతి చెందిన సంఘటన గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం ఉదయం 1 గంటకు ఈ ఈ సంఘటన జరిగిని ఆదివారం ఉదయం గ్రామ పూరవీధుల్లో ఊరేగింపు అనంతరం పాన్పు కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చిన్నలు తప్పుడు గుళ్ళు తో చిడతలతో అంగరంగ వైభవంగా గ్రామస్తులంతా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు స్థానికులు కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఇనరవు కుటుంబం ఈ చిన్న ఎద్దును ప్రేమలతో పెంచుకుని గరిడిగా చూసుకునేది. ఆకస్మిక మరణం గ్రామంలో శోకాన్ని కలిగించింది. గ్రామస్తులు ఐదేశిక ఆచారాల ప్రకారం పాన్పు నిర్వహిస్తారు.

## దళితుల దీక్ష 21వ రోజుకు... అధికారుల మౌనం!

**- న్యాయం దాకా వెనుకడుగు లేదు - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పంచదార్ల ప్రాంత దళితుల సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న నిరవధిక దీక్ష ఆదివారం 21వ రోజుకు చేరుకుంది. మండుతున్న ఎండలోనూ మహిళలు, చిన్నారులతో కలిసి బాధితులు రోడ్డుపై కూర్చొని తమ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు లేకున్నా “డిమాండ్లు నెరవేరే వరకూ దీక్ష ఆగదు” అని స్పష్టం చేస్తున్నారు. ఆందోళన తీవ్రతరమవుతున్న ఈ నేపథ్యంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బాధితులకు సంఘీభావం తెలిపారు. మూడు వారాలుగా ప్రజలు రోడ్డుపై కూర్చొని పోరాడుతున్నా జిల్లా యంత్రాంగం స్పందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కూడా చర్చలకు ముందుకు రాకపోవడం విచారకరమని విమర్శించారు. “ప్రజాస్వామ్యంలో ప్రజల గోడును పట్టించుకోకపోవడం అంగీకారయోగ్యం కాదు. దళితుల భూములు, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత. వెంటనే చర్చలు ప్రారంభించి న్యాయం చేయాలి. లేకపోతే ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుంది,” అని హెచ్చరించారు. దీక్ష 21 రోజులు దాటడంతో ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. పరిస్థితి అదుపు తప్పకముందే అధికారులు జోక్యం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# సీపీ ఫోన్ తో తక్షణ స్పందన...బాధితురాలికి న్యాయం

**- పరిధి కాకపోయినా స్పందించిన నగర పోలీస్ కమిషనర్- సీసీ కెమెరాలతో నిందితుడి గుర్తింపు**

**- ఆర్‌పీఎఫ్ వేగవంతమైన చర్యతో బాధితుల కు న్యాయం**



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖ నుండి ఆగ్రాకు రైలులో ప్రయాణిస్తున్న ఓ మహిళా ప్రయాణికురాలు 200 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 12,500 నగదు ఉన్న బ్యాగును విశాఖ రైల్వే స్టేషన్ వద్ద కోల్పోయిన ఘటనలో, నగర పోలీస్ కమిషనర్ చొరవతో గంటల్లోనే కనుగున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన కమిషనర్ నంబరుకు ఫోన్ చేసి బాధితురాలు తన ఆవేదన వ్యక్తం చేయగా, పరిస్థితి తీవ్రతను గ్రహించిన నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తక్షణమే స్పందించారు. అప్పటికే రైలు నగర పరిధి దాటిపోవడంతో, సంబంధిత అంశాన్ని రైల్వే రక్షణ దళం అయిన ఆర్పీఎఫ్ అధికారులకు తెలియజేశారు. ఆర్‌పీఎఫ్ సిబ్బంది వెంటనే విచారణ ప్రారంభించి, సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. దర్యాప్తులో హర్యానాకు చెందిన వ్యక్తిని నిందితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగును స్వాధీనం చేసుకున్నారు. పరిధి కాకపోయినా బాధితురాలి సమస్యను తనదిగా భావించి స్పందించిన కమిషనర్ చర్యలతో కేసు వేగంగా పరిష్కారమైంది. తన ఆస్తి సురక్షితంగా లభించడంతో బాధితురాలు కమిషనర్ మరియు ఆర్‌పీఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీసుల అప్రమత్తత, పరస్పర సమన్వయం మరోసారి ప్రతిఫలించిన ఘటనగా మరోసారి రుజువైంది.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళులు అర్పించిన సీపీ



**విశాఖ క్రైం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** తెలుగు నేల గర్వించదగ్గ తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా విశాఖ నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 1846లో జరిగిన తిరుగుబాటుకు నాయకత్వం వహించిన మహనీయుడిగా ఉయ్యాలవాడ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరుల్లో ఆయన ఒకరని కొనియాడారు. దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల స్ఫూర్తి ప్రతి ఒక్కరిలో దేశభక్తిని నింపాలని, ముఖ్యంగా యువత త్యాగం, నిబద్ధత, సేవాభావం వంటి విలువలను అలవర్చుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. నగర పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని మహనీయుడి సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా కవలల దినోత్సవం



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** నగరంలో ఉన్న ఫ్రైడ్ సమావేశ మందిరంలో ఆదివారం కవలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామ--లక్ష్మణ సోదరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది కవలలు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై సందడి చేశారు. అంతర్జాతీయ కవలల దినోత్సవం సందర్భంగా ఒక్కచోట చేరిన కవలలు తమ ప్రతిభను ప్రదర్శించారు. ర్యాంప్ వాక్, క్యాట్ వాక్ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఒకే తరహా దుస్తుల్లో, ఒకే శైలిలో అలంకరించుకున్న కవలలు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. చిన్నారుల నుంచి యువత వరకు అన్ని వయసుల కవలలు పాల్గొని ఆటపాటలతో ఉత్సాహాన్ని నింపారు. వేదికపై నిర్వహించిన వినోద కార్యక్రమాలు హాజరైన వారిని కట్టిపడేశాయి. కార్యక్రమం ముగింపులో అందరూ కలిసి కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులు, ఆహ్వానితులు, నిర్వాహకులు ఈ వినూత్న వేడుకను మరపురానిదిగా మార్చారు. కవలల మధ్య స్నేహబంధాలను బలోపేతం చేయడం, పరస్పర పరిచయాలను పెంపొందించడం ఈ వేడుక ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

# గీతంలో సౌత్ జోన్ చదరంగం పోటీల ఫలితాలు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలను అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఆధ్వర్యంలో ఆదివారం ఉత్సహంగా రెండువ రోజు జరుగుతున్నాయి. ఈ పోటీలకు లక్ష్మిభాయ్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గాల్వియర్) కృష్ణ కాంత్ సాహు పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. పోటీలకు ఛీఫ్ ఆర్బిట్రేటర్ గా జి.వి.కుమార్, సహయ ఆర్బిట్రేటర్‌లుగా ప్రసాద్, శ్రీకాంత్‌లు వ్యవహరించారు. చెస్ పోటీల ఫలితాలు: రెండువ రోజు దక్షిణ మండల (సౌత్ జోన్) అంతర్ విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం (చెస్) పోటీలు ఫలితాలు మూడు రౌండులు పూర్తి అయ్యేసరికి యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, ఎస్.ఆర్.ఎమ్ విశ్వవిద్యాలయం , అన్నా విశ్వవిద్యాలయం , జె.ఎన్.టి.యు కాకినాడ విశ్వవిద్యాలయం, భారతైర్ విశ్వవిద్యాలయం 6 పాయింట్లుతో ముందంజులో ఉన్నాయి. డాక్టర్ ఎన్.టి.ఆర్.విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ ఆఫ్ కాలికట్, వి.టి.యు బెల్గావి, మధురాయ్ కామరాజ విశ్వవిద్యాలయం, నిట్టి డీమ్డ్ టూ బి విశ్వవిద్యాలయం మూడు రౌండ్లు పూర్తి అయ్యేసరికి 5 పాయింట్లుతో విజయం సాధించారు. కార్యక్రమంలో గీతం కేంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తీక్, గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరక్టర్ జి.శ్రీనివాస్, గీతం క్రీడా విభాగం సీనియర్ మేనేజర్ కె.తపశ్వి తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు పై సమీక్ష సమావేశం



**పద్మనాభం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం జనసేన మండలాధ్యక్షుడు మరియు భీమిలి ఏఎంసీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన జనసేన సభ్యత్వ నమోదుపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఇకనుంచి జన సైనికులను ఉద్యమి సాధక్ మరియు ఉద్యమి ప్రదాత లగ వర్గీకరించడం జరిగిందని ఇకనుంచి జన సైనికులను ఈ పేర్లతోనే పిలవబడుతుందని తెలియజేశారు. అనంతరం మండలంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం మరియు పార్టీ బలోపేతం గురించి పద్మనాభం మండలం జనసైనికులతో సమీక్ష సమావేశంలో చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వెన్నె బంగారు నాయుడు , సీనియర్ నాయకులు పుప్పాల అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి సూరప్పుడు, మండల బూత్ కన్వీనర్ చింతపల్లి సోమేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్స్ కిలారి రమణ మరియు రెడ్డి శ్రీను, ఎన్.బి నాయుడు, జలగడుగుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫిలిం ఫేర్ కేరళ టూరిజం సౌత్ 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మకమైన ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ 70వ సంచిక వేడుకలు తొలిసారిగా లిలికొచ్చి లిలిలో కేరళ టూరిజం భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలుగు విభాగంలో పుష్ప 2: ది రూల్ ఐదు అవార్డులతో అగ్రస్థానంలో నిలిచింది. ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్ ఎంపికయ్యారు. మలయాళంలో ఆడుజీవితం ఐదు అవార్డులు సాధించగా, మమ్మోట్టి ఉత్తమ నటుడిగా నిలిచారు. తమిళ విభాగంలో అమరాన్ ఎనిమిది అవార్డులతో మెరిసింది. ఉత్తమ నటుడిగా శివాకార్తికేయన్ , ఉత్తమ నటిగా సాయి పల్లవి అవార్డులు అందుకున్నారు. కన్నడలో కృష్ణం ప్రణయ సఖి మూడు అవార్డులు గెలుచుకుంది. ఈ అవార్డులు దక్షిణ భారత సినీ ప్రతిభను మరోసారి చాటిచెప్పాయి

# నేడు కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



అనకాపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్), రెవెన్యూ క్లినిక్ ల కార్యక్రమాన్ని నేడు ఫిబ్రవరి 23 సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంతో పాటు జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి తెలుసుకోవాలని అర్జీదారులకు కలెక్టర్ సూచించారు. పి జి ఆర్ ఎస్ కు హాజరు కాని అర్జీదారులు లి(మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

– డి ఆర్ డి ఏ రత్నప్రభ



**మునగపాక, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలం లో తిమ్మరాజుపేట పంచాయితీ లో కుటుంబ జీవనోపాధి ప్రణాళిక పై శిక్షణ కార్యక్రమానికి డి ఆర్ డి ఎ డీపీఎం రత్నప్రభ పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబం లక్షాదికారి కావాలని జీవనోపాది మేరుగు పరుచుకొనుటకు సహయ సహకారం అందించడానికి కుటుంబ జీవనోపాధి ప్రణాళిక సర్వే ఈ నారీ లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా ఈ కుటుంబ జీవనోపాధి సర్వే డ్వాక్రా సంఘం లో ఉన్న ప్రతి మహిళ కుటుంబ సభ్యులందరికీ చెయ్యండం కుటుంబంలో సంపాదన ద్వారా ఆదాయ నిర్ధారణ చేసి యాప్ లో నమట్టదు చేయడం జరుగుతుంది, ఈ నారీ లు మరియు సి ఆర్ పి లు ఈ సర్వే ఏవిదంగా చేస్తున్నారని పరిశీలించారు,, అలాగే సర్వే లో ఎమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి సమస్య ను నివృత్తి చేయడం జరిగింది, అలాగే సంఘ సభ్యులకు అవగాహన కల్పిస్తూ వారికి ఈ కుటుంబ జీవనోపాధి అదాయము మార్గాలు ను సర్వే గురించి తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏపిఎం వై.బాలరాజు, సీసీలు మోది నాయుడు,వేణు, వివో ఏ లు అప్పారావు స్వామి, శ్రావణి మరియు ఈ నారీ లు మహిళలు పాల్గొన్నారు

## నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి




**నర్సీపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం గ్రంథాలయ అధికారిని. దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించడమైనది ఈ సందర్భంగా మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధులు అయిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి కార్యక్రమమునకు ముఖ్య అతిథులు విశ్వనాథం (ఆడిటర్), రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు. ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభాకర్ మాస్టర్ గారు మాట్లాడుతూ మనకు తెలియని స్వాతంత్ర్య సమరయోధులు ఎందరో ఉన్నారని వారిని కూడా పాఠ్య పుస్తకాలలో వారి జీవిత చరిత్రలను తెలియజేసేలా ప్రచురించాలని కోరారు.ఈ దినం మరొక ముఖ్యమైన రోజు అని " రేపటి భవిష్యత్తు కోసం ముందుగా ఆలోచన విధానం ఉండాలని తెలియపరిచారు. తదుపరి రాజ్యలక్ష్మి అప్పటి బ్రిటిష్ రాక్ష తత్వపరిపాలన లో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారు ఎందువలన పోరాటం చేశారు? అన్న చరిత్రను క్లుప్తంగా వివరించారు. గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ బ్రిటీష్ వారి దుష్ట పాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డిఅని, రాయలసీమలో రాయల కాలం నుండి పాలె గాళ్ళు ప్రముఖమైన స్థానిక నాయకులుగా ఉండేవారని అలాంటి వారితో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఒకరి, కంపెనీ దొరతనాన్ని ఎదిరించి వీర మరణం పొందారని గ్రంథాలయ అధికారిని అన్నారు. చివరిలో పిల్లలకు గేమ్స్ ఆడించారు ఈ కార్యక్రమానికి పాఠకులు, యువతి యువకులు, వివిధ పాఠశాల విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలు మరిచిపోయావా బాబు

– వైయస్సార్ పార్టీ అచ్చుతాపురం మండల అధ్యక్షులు దేశం శెట్టి శంకర్రావు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22 , మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా విస్మరిం చారు. దగాకోరు హామీలతో అధికారంలోకి రాగానే ప్రజల్ని మోసం చేశారు. 20 నెలల పాలనలో ఏ ఒక్క పథకమూ పూర్తిగా అమలు చేయలేదు. గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాల లబ్దిదారులను తగ్గించారు. ని నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇవ్వలేదు. 50 సంవత్సరాలు దాటిన వారికి కొత్త పింఛన్ల ఊసేలేదు. సూపర్ సిక్స్ హామీలు పూర్తి చేయకుంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారు.

## నర్సీపట్నంలో భారీ జాబ్ మేళా

: పోస్టర్‌ను విడుదల చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని రిషి డిగ్రీ కళాశాల వేదికగా ఈ నెల 24వ తేదీన (మంగళవారం) నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు ఆదివారం తమ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉపాధి మేళాలో సుమారు 17 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయని, వీటి ద్వారా 1855 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమాతో పాటు బి.టెక్ పూర్తి చేసిన అభ్యర్థులకు మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 24న ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9000092227, 90147 65287 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ టిడిపి జనరల్ సెక్రటరీ లాలం కాశీ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వేచలపు సూర్యచంద్ర మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## నూకాలమ్మవారి ఆలయ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో నూతన దేవాలయ ప్రారంభోత్సవం సందర్భంగా తుది దశకు చేరుకున్న పనులను ఎమ్మెల్యే కొణతాల ఆదివారం పరిశీలించారు. అనంతరం త్వరలో నిర్వహించే అమ్మవారి జాతర మహోత్సవ ఏర్పాట్లును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను మరియు ధర్మకర్తలు, కార్యనిర్వాహణ అధికారి వై శ్రీధర్ , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## నూకాంబికా ఆలయ నిర్మాణం పనులను పర్యవేక్షించిన

: స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** స్థానిక నూకాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులను శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, ఎలక్ట్రిషన్ కు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అమ్మవారి నూతన విగ్రహ తయారీ పనుల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయు ఎలక్ట్రికల్, రంగులు, డ్రైనేజి పనులు దగ్గర ఉండి పూర్తి చేయాలని ఆలయ కమిటీని ఆదేశించారు. ఈ లోపు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అక్కడ నుండి మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్దకు వెళ్లి ఆలయ పనులు పర్యవేక్షించారు ఆలయాన్ని రంగుల తో విద్యుత్ దీపాలతో అమ్మవారి పండగకు రెడీ చేయాలని సూచించారు ఇప్పటికే ఆలయానికి రంగులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూకంబిక ఆలయ కమిటీ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, ఎమ్మార్వో ఎల్. రామారావు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మనిషి ఆరోగ్యంగా జీవనం సాగించాలంటే ప్రతి రోజు క్రమం తప్పకుండా వ్యయం చేయాలి




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: మనిషి ఆరోగ్యమైన జీవనం సాగించాలంటే ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని వ్యాయామ శిక్షకులు ఎన్. వెంకట శివ కుమార్ అన్నారు. ఆదివారం కోట్ని శివ ఆధ్వర్యంలో కొండకర్లలో జరిగిన ఇంటిగ్రేటడ్ ఫిట్నెస్ వ్యాయామ శిక్షణ శాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామం ద్వారా ఎటువంటి అనారోగ్య సమస్యనైనా అరికట్టవచ్చునని ఆయన అన్నారు. ప్రస్తుత ఆదునిక యుగంలో చాలా మంది వివిధ కారణాలచేత అనారోగ్య సమస్యలను ఎదుర్కుంటూ ఆసుపత్రి పాలౌతున్నారు. ఇటువంటి సమస్యలను అధికమించి ఆరోగ్యమైన జీవనం సాగించాలంటే శిక్షకుల పర్యవేక్షణలో యోగా, ప్రానాయామం, మెడిటేషన్, జిమ్, జెమ్నాస్టిక్, స్విమ్మింగ్ వంటి అనేక వ్యాయామం చేసినట్లైతే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్" దూళి రంగనాయకులు, వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్పిపి చేకూరి శ్రీనువాసరాజు, పీలా తులసీ రామ్, గంగిరెడ్డి లక్ష్మీరాము, సియ్యాద్రి బుజ్జి, నగిరెడ్డి నాగేశ్వర్రావు, పల్లి శేషగిరిరావు, కాసు అంజిరెడ్డి, ఎమ్వీఆర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**రావికమతం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపాక నుంచి రావికమతం వెళ్లే రహదారి కారు రోడ్డుగా అభివృద్ధి పనులకు ఆదివారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు భూమి పూజ చేశారు. రావికమతం నుంచి మరుపాక వెళ్లేందుకు నాగన్నపాలెం మీదుగా దగ్గర దారి ఉన్నప్పటికీ కచ్చా రహదారి కావడంతో దాసరి పాలెం మీదుగా రావికంతో చేరుకుంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి మరుపాక గ్రామస్తులు తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఆయన మరుపాక నుంచి నాగన్నపాలెం మీదుగా రావికమతం వెళ్లే రహదారి తారు రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపౌండ్ 96 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కోమటి శంకర్రావు, ఎంపీటీసీ ముచ్చా సూర్యనారాయణ, జెర్రిపోతుల రాంబాబు గొర్లె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక



**గొలుగొండ, పిబ్రవరి 22, మేజర్‌న్యుస్:** గొలుగొండ మండలం జోగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ 1995--96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల గెట్ టుగెదర్ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఆ కాలంలో సేవలందించిన ఉపాధ్యాయులు ప్రకాశరావు, కామేశ్వరరావు, లక్ష్మణరావు ప్రత్యేకంగా హాజరయ్యారు. మూడు దశాబ్దాల పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలలో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా బ్యాచ్ సభ్యులు పాఠశాల అభివృద్ధికి భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం కోసం రూ.10,000 విరాళం అందజేశారు. అలాగే ఆ బ్యాచ్‌కు చెందిన ఆర్థికంగా వెనుకబడిన స్నేహితురాలి కుటుంబానికి స్నేహితులు కలిసి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, స్కూల్ కమిటీ చైర్మన్ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ రగ్బీ లో ఆంధ్ర రాష్ట్ర జట్టుకు కాంస్య పతకాలు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** సౌత్ జోన్ రగ్బీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాలికల జట్టు కాంస్య పతకాలను కైవసం పథకాలతోపాటు 48000/- నగదు చెక్కును అందుకున్నారు. ఆదివారం తమిళనాడు రాష్ట్రంలోని జోహార్ లాల్ నెహ్రూ స్టేడియం లో ముగిసిన సౌత్ జోన్ రగ్బీ లీగ్ పోటీలు జరిగాయి. ఆంధ్ర సబ్ జూనియర్ బాలికల జట్టు 5-0 స్కోరుతో తమిళనాడుపై పై లీగ్ లో విజయం సాధించింది. సెమీఫైనల్ లో కర్ణాటక తో ఎనితిరిగి మూడో స్థానం కోసం తెలంగాణ జట్టుపై 10-0 స్కోరుతో విజయం సాధించింది. దీనితో ఒకటవ స్థానం కేరళ, రెండో స్థానం కర్ణాటక, మూడవ స్థానం ఆంధ్రప్రదేశ్ జట్టు లో నిలిచింది. విజేతలకు బాలీవుడ్ నటుడు నవీన్ రాయి ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు కలిసి చెక్కు మెడల్స్ ను అందజేసి కోచ్ వెంకట్ , మేనేజర్ దివ్య ను అభినందించారు.

## ఇంటర్ పరీక్షల వివరాలు మీడియాకి తెలపకూడదన్న ప్రిన్సిపల్



**రావికమతం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్ష ఏర్పాట్లు మీడియాకు తెలపడానికి ప్రిన్సిపల్ నిరాకరించారు. ఎంతమంది విద్యార్థులు రేపు పరీక్షల్లో పాల్గొంటున్నారు, వీరికి అవసరమైన రూములు, ఫర్నిచర్, విద్యుత్ సదుపాయం, త్రాగునీరు, ప్రాథమిక వైద్యం తదితర వివరాలను తెలపాలని ఆదివారం కావడంతో ఫోనులో ప్రిన్సిపల్ ను ఎన్ డి పి సూర్య ప్రతినిధి వినయంగా కోరినప్పటికీ ఉన్నతాధికారులు పరీక్షలకు సంబంధించి ఎటువంటి సమాచారం మీడియాకు ఇవ్వకూడదని తెలియజేశారు.

## టి.అర్జాపురం లో శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన



**రావికమతం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** రావికమత మండలం టి అర్జాపురంలో పూర్తిగా రాతితో నిర్మించనున్న శివాలయం నిర్మాణానికి ఆదివారం అర్చకులు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు ఆలయం నిర్మించనున్న స్థలాన్ని పంచామృతాలు పసుపు నీళ్లతో వేద మంత్రాల మధ్య సంప్రోక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొండ నాయుడు, సర్పంచ్ మడగల పాల్గొన తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై జారిపడి యువకుని మృతి



**మునగపాక, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులపల్లి గ్రామానికి చెందిన బొందలు పెంట జగన్నాధరావు కుమారుడు బందల మురళి (18) తేదీ 21 శనివారం రాత్రి తన స్నేహితులతో కలిసి ఒక వివాహ వేడుక కి హాజరై తిరిగి రాత్రి 1.30 , నాగులపల్లి గ్రామంలో మరుసటి రోజు జరగబోయే ఫంక్షన్ కి ఏర్పాట్లు చేస్తూ , రాత్రి సుమారు 1.40 గంటలకు తెలిసిన వారి కొబ్బరి తోటలో చెట్టెక్కి కొబ్బరికాయలు తీసే సమయంలో అనుకోకుండా జారి పడిన ఘటన జరిగింది.అనంతరం అతడిని స్నేహితులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతిచెందినట్లు నిర్ధారించారు. దీనిపై స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన వీరుడు ఉయ్యాలవాడ

**- అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ**



**అనకాపల్లి, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ పాలనపై సింహ స్వప్నమై నిలిచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 175వ వర్ధంతి వేడుకలను అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ ఉయ్యాలవాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాయలసీమ గడ్డపై పరాయి పాలనను ఎదిరించి, తెలుగు వారి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన ధీశాలి నరసింహారెడ్డి అని కొనియాడారు. సైనిక బలం తక్కువగా ఉన్నా, కేవలం ప్రజా మద్దతుతో బ్రిటీష్ సామ్రాజ్యాన్ని వణికించిన ఘనత ఆయనది అని పేర్కొన్నారు. నేటి తరానికి ఆయన పోరాట పటిమ, దేశభక్తి ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. స్వాతంత్ర్య యోధుల త్యాగ ఫలమే నేటి స్వేచ్ఛ అని, వారి ఆశయాలకు అనుగుణంగా పోలీసులు అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని నరసింహారెడ్డి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## వైజాగ్ ప్రీమియం లీగ్ సీజన్ 4 విజేతగా మాస్టర్స్ బ్లాస్టర్స్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** వైజాగ్ ప్రీమియం లీగ్ సీజన్ 4 టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం నుంచి గీతం వర్సిటీ మైదానంలో గ్రాండ్ ఫైనల్స్ జరిగాయి. మాస్టర్ బ్లాస్టర్స్ జట్టు విజేతగా నిలిచింది. ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పాల్గొని, విజేతకు ట్రోఫీ, రూ 2 లక్షల నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి లో మాణిక్యాలు వెలికితీసేందుకు ఇలాంటి వేదికలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, క్రీడాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేసిందని పేర్కొన్నారు. ఈ తరహా టోర్నమెంట్ ల ద్వారా అనేక మంది క్రీడాకారులు తమ ప్రతిభ కనపరిచారని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు రాజా, రాహుల్, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా కాళి మాత పండగ

– గొలుగొండ పిబ్రవరి 22 మేజర్ న్యుస్

– ఎర్రవరంలో ఘనంగా కాళికామాత పండుగ

నర్సీపట్నం పరిసర ప్రాంతమైన చిడిగుమ్మల ఎర్రవరం గ్రామంలో ఆదివారం ఉదయం శ్రీ కాళికామాత పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వరహాలు బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి మూడేళ్లకు ఒకసారి జరిగే ఈ పండుగలో భాగంగా నర్సీపట్నం నుండి ఊరేగింపుగా బయలుదేరిన భక్తులు చీడిగుమ్మల ఎర్రవరం నుంచి అడవిలో వెలసిన అమ్మవారి గుడి వరకు చేరుకున్నారు. డప్పు వాయిద్యాలు,



బాణాసంచా పేలుళ్ల మధ్య కాళికామాతను ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## సర్పంచ్ నిధులుతో రామాలయం గుడి వద్ద ప్లాట్ఫారం శంకుస్థాపన చేసిన "పల్ల నాగమణి



**పరవాడ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండలంలో గల పెదముషిడివాడ పంచాయతీ శివారు గ్రామం నక్కావని పాలెంలో ఆదివారం ఉదయం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పల్లా నాగమణి. అనంతరం సర్పంచ్ మాటలాడుతూ మేజర్ పంచాయతీ అయిన పెద్దముషిడివాడ శివారు గ్రామాలో అభివృద్ధి చేయడానికి పంచాయతీ నిధులు మంజూరు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ మేరకు పంచాయతీ నిధులు 5 లక్షల రూపాయలతో నక్కవా నిపాలెం గ్రామంలో రామాలయం వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పల్లా కబడ్డీ అప్పారావు,ఉప సర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి, ఎలమర్తి బుజ్జి, నరపిన్ని శ్రీనివాసరావు, బర్ల వెంకీనాయుడు,అలమండ నారాయణరావు, దాలిబోయిన పైడిరాజు, జనసేన నాయకులు కరణం నర్సింగ రావు, వార్డు మెంబర్ మడక ప్రసాద్, దళిబోయిన దేవుడు, మల్లేష్ రావు,నారపిని గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల ఏయూ ప్రతిష్టను మరింత పెంచాలి

### – టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం వి ప్రణవ్ గోపాల్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** వందేళ్ల చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యత విద్యార్థి సంఘాలపై ఉందని టి.ఎన్.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో విద్యాపరమైన అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థి సంఘాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే



విశ్వవిద్యాలయం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందుతుందని అన్నారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థలో అనేక విప్లవాత్మక సంస్కరణలు అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ ప్రమాణాలు తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ విజయవంతంగా పూర్తయిందని, రానున్న రోజుల్లో మరిన్ని డీఎస్సీ నియామకాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ ఆలయం వార్షికోత్సవం



**మునగపాక, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక సంతబైలా శ్రీకృష్ణ భగవాన్ ని ఆలయ రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం స్వామి వారి నామం నిమిత్తం పెంటకోట ఆదినారాయణ, పార్వతి దంపతుల కుమారుడు యశోద కృష్ణ తేజ బేడ ఎత్తు బంగారం బహుకరించారు, ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేకమైన పూజలు, అభిషేకములు, ఘనంగా నిర్వహించారు, అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ, అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో కర్రి కోటి, సరగడం గణేష్ మాస్టారు, వేగి రామకృష్ణ, కాండ్రేగుల మణికంఠ, విల్లూరి నాయుడు, సరగడం జగన్, దాడి నాయుడు, హైటెక్ బాయ్స్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమదారులకు అండ ఎలమంచిలి డి ఆర్ కార్యాలయం

### – అసిస్టెంట్ రిజిస్టర్ సత్యనారాయణపై విచారణ ఏది.. క్రమశిక్షణ చర్యలు ఎప్పుడు ..

**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా సహకార శాఖ ఎలమంచిలి డి ఆర్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్టర్ గా పనిచేస్తున్న సత్యనారాయణపై అందిన ఫిర్యాదులు విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని సహకార శాఖ అధికారి ఎలమంచిలి డి ఆర్ కి ఆదేశాలు ఇచ్చినప్పటికీ నేటికీ డిఆర్ పై ఏ విధమైన చర్యలు చేపట్టలేదని దీనిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తక్షణమే విచారణ జరపాలని ప్రజా సంకల్ప వేదిక



ఆంధ్రప్రదేశ్ ఆర్ టి ఐ స్టేట్ జనరల్ సెక్రెటరీ అర్జిల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. తాండవ షుగర్ ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి పర్సన్ ఇన్చార్జిగా పనిచేసిన అసిస్టెంట్ రిజిస్టర్ గా పనిచేసిన సత్యనారాయణ పలుమార్లు అక్రమాలకు పాల్పడి సొసైటీ ఎంప్లాయిస్ నిధులు పక్కదారి పెట్టించారని పూర్తి స్థాయి ఆధారాలతో రాష్ట్ర సహకార శాఖ అధికారికి జిల్లా సహకార శాఖ అధికారికి అందిన ఫిర్యాదుపై ఎలమంచిలి డిఆర్ కార్యాలయం అధికారులు విచారణ జరిపి నివేదిక అందించాలని కోరినప్పటికీ, డి ఆర్ స్పందించలేదని దీంతో డి ఆర్ కార్యాలయంలో పారదర్శకత ఎక్కడ ఉందని ప్రశ్నించారు . ఇప్పటికే రాష్ట్ర కమిషనర్ కు పలుమార్లు ఫిర్యాదులు వెళ్ళినప్పటికి చిత్తశుద్ధి లేదని, విచారణల పేరుతో కాలయాపన చేస్తూ అక్రమదారులకు వత్తాస పలుకుతున్నారని నష్టపోయిన రైతులకు న్యాయం జరగలేదన్నారు. తక్షణమే తాండవ షుగర్ ఎంప్లాయిస్ క్రెడిట్ కో అపరేటివ్ సొసైటీపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి అక్రమాలన్నీ వెతికి తీసి బహిరంగ పరిచి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ ఆర్ టి ఐ స్టేట్ జనరల్ సెక్రటరీ అర్జిల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు.

# పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశ్వసనీయ సమాచారం ఆధారంగా సీఐ ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో ఎస్ఐ మనోజ్ కుమార్, సిబ్బంది కశింకోట గ్రామ పరిసర ప్రాంతంలో జూద కార్యకలాపాలపై ఆదివారం దాడి నిర్వహించారు. ఈ దాడి సందర్భంగా పేకాట ఆడుతూ జూదంలో పాల్గొంటున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారి వద్ద నుండి 52 పేకాట కార్డులు, రూ. 1,200/- నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. జూద కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

### – సీఐ స్వామినాయుడు



**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** కశింకోట గ్రామంలో ఉన్న వివేకానంద స్కూల్ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా కశింకోట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ. స్వామి నాయుడు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో క్రమశిక్షణ, కష్టపడి చదవడం, మంచి లక్ష్యాలను నిర్దేశించుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న ఆన్లైన్ మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అన్యుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు పంచుకోవడం, సోషల్ మీడియా లింకులు క్లిక్ చేయడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు బానిస కావడం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన పరిణామాలను వివరించారు. మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు పోలీసు శాఖ అందిస్తున్న మార్గదర్శకానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామ కమిటీల్లో అచ్యుతాపురం మొదటి స్థానం

### – నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** పార్టీ అనుబంధ విభాగాల గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడంలో అచ్యుతా పురం మొదటి స్థానంలో నిలిచిందని యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ తెలి పారు. వైఎస్సార్సీపీ మండలాధ్యక్షుడు దేశంశెట్టి శం కర్రావు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. ధర్మశ్రీ మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు తల పెట్టిన గ్రామ కమిటీల ఏర్పాటు ద్వారా గ్రామస్థాయి నుంచి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా పోరాటం చేయొచ్చన్నారు. మండలంలో 2,110 మంది కమిటీ సభ్యులను డిజిటలైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో వైఎస్సార్సీపీ బలోపేతానికి సైనికుల్లా పాటుపడుతున్న కమిటీ సభ్యులందరికీ ఉచిత బీమా కల్పిస్తుం దన్నారు. గ్రామ కమిటీ ఏర్పాటుకు సహకరించండి సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల సీనియర్ నాయకులు కోన లచ్చన్నాయుడు, మారిశెట్టి సూర్యనారాయణ, భీముని వెంకటేశ్వర్రావు, బలిరెడ్డి శ్రీను, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళ పోలీసు స్టేషన్ నూతన ఏసీపీ గా అంబెద్కర్..



**మధురవాడ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో మహిళల భద్రత, రక్షణకు కీలకమైన మహిళ పోలీస్ స్టేషన్‌కు ఎట్టకేలకు పూర్తి స్థాయి అధికారి నియామకం జరిగింది. మహిళ పోలీస్ స్టేషన్ ఏసీపీగా సిహెచ్ అంబేద్కర్‌ను నియమిస్తూ రాష్ట్ర డీజీపీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంతో గత ఎనిమిది నెలలుగా కొనసాగుతున్న ఇన్‌చార్జ్ విధానానికి తెరపడింది. విశాఖ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళల సమస్యల పరిష్కారానికి ఈ పోలీస్ స్టేషన్ కీలకంగా పనిచేస్తోంది.అయితే ఇన్నాళ్లు పూర్తి స్థాయి ఏసీపీ లేకపోవడంతో పరిపాలనా నిర్ణయాల్లో ఆలస్యం, కేసుల పరిష్కారంలో నెమ్మదితనం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఇప్పుడు శాశ్వత నియామకంతో ఆ లోటు భర్తీ అయినట్లు భావిస్తున్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి మహిళలపై గృహ హింస, వేధింపులు, మోసాలు, కుటుంబ వివాదాలు వంటి అనేక కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కొత్త ఏసీపీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు సమాచారం. ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే దిశగా అడుగులు వేయనున్నారని వర్గాలు పేర్కొన్నాయి. సత్వర స్పందన -- భరోసా కల్పన మహిళ పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి మహిళకు భద్రతా భావన కలిగించడం, ఫిర్యాదు నమోదు నుంచి విచారణ వరకు పారదర్శక విధానం అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. సత్వర స్పందనతో పాటు చట్టపరమైన చర్యల్లో వేగం తీసుకురావడం ద్వారా మహిళలకు నమ్మకం కలిగించే వాతావరణం ఏర్పడనుంది. ప్రజల్లో సానుకూల స్పందన ఇన్‌చార్జ్ వ్యవస్థ ముగిసి పూర్తి స్థాయి అధికారి బాధ్యతలు చేపట్టడం పట్ల నగర ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. మహిళల సమస్యలపై మరింత చురుకుదనం కనబరిచే దిశగా ఈ నియామకం కీలక మలుపు కానుందని పలువురు అభిప్రాయపడుతున్నార. మొత్తానికి, సిహెచ్ అంబేద్కర్ నియామకం మహిళల న్యాయ పోరాటానికి బలమైన ఆధారంగా నిలవనుందని నగరంలో చర్చ సాగుతోంది.

## బాడీ బిల్డర్స్ అసోసియేషన్ 30 ఏళ్లు పూర్తి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కు 30 ఏళ్లు పూర్తి అయందని విశాఖ జిల్లా బాడీ బిల్డర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ వై.శ్రీనివాస రావు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో. అసోసియేషన్ దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కలెక్టర్ ఆఫీస్ దరి వున్న రామ్ సాయి జిమ్ లో కార్యక్రమాలు జరిగాయి. ముఖ్య అతిధులుగా ఏ యూ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్, ఏ యూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ప్రొఫెసర్ ఎన్ విజయ్ మోహన్ అసోసియేషన్ ప్రతి నిదులను అభినందనలు తెలిపారు. అసోసియేషన్ చీఫ్ పెట్రన్ కె వేణుగోపాల రావు, పెట్రన్ ఎస్ సురేష్, అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ కె.గురునాధరావు, డాక్టర్ రత్నాకర్, నేషనల్ రిఫరీస్, ఇతర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు హాజరు అయ్యారు.

# భారతదేశంలో చారిత్రాత్మక విజయం

**– విశాఖపట్నంలోని హోమిబాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్లో మూడు సంవత్సరాల బాలికకు అరుదైన టాండమ్ ఆటోలాగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్ప్లాంట్ విజయవంతంగా నిర్వహించబడింది.**



**పరవాడ, ఫిబ్రవరి 22, మేజర్ న్యూస్:** అణుశక్తి విభాగం, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని ముంబై కేంద్రంగా పనిచేస్తున్న టాటా మెమోరియల్ సెంటర్ యూనిట్ విశాఖపట్నంలోని హోమీ పాపా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్లో అరుదైన బాల్య మెదడు ట్యూమర్కు టాండమ్ ఆటోలాగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్ప్లాంట్ విజయవంతంగా నిర్వహించారు. దీనిపై హాస్పిటల్ పిఆర్ఓ అందించిన వివరాలు మేరకు ఈ ఆధునిక చికిత్స రెండు దశలుగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయబడుతుంది. మొదట రోగికి అధిక మోతాదులో కీమోథెరపీ ఇవ్వబడుతుంది. అనంతరం, ముందుగా సేకరించి భద్రపరచిన రోగి స్వంత స్టెమ్ సెల్లను తిరిగి శరీరంలోకి ప్రవేశపెడతారు. ఇదే విధానాన్ని వరుసగా రెండుసార్లు నిర్వహిస్తారు. తీవ్రమైన క్యాన్సర్లలో లోతైన మరియు దీర్ఘకాలిక ఉపశమనాన్ని సాధించేందుకు ఈ చికిత్స రూపుదిద్దుకుంది. మొత్తం ప్రక్రియ సాధారణంగా ఆరు నెలల వ్యవధిలో పూర్తవుతుంది. ఇది దేశంలో బాల్య ఆంకాలజీ రంగంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఈ విధానాన్ని "డబుల్ ఆటోలాగస్ ట్రాన్స్ప్లాంట్" అని కూడా పిలుస్తారు. ఈ చికిత్సను మూడు సంవత్సరాల బాలికకు నిర్వహించారు. ఆమెకు అరుదైన మరియు అత్యంత దూకుడైన మెదడు ట్యూమర్ నిర్ధారణ అయింది. ఇటిఎమ్ఆర్ చిన్నపిల్లల్లో కనిపించే అత్యంత అరుదైన మరియు తీవ్రమైన దుష్ట స్వభావం గల మెదడు ట్యూమర్లలో ఒకటి. గతంలో తీవ్ర మల్టీమోడల్ చికిత్సలున్నప్పటికీ దీర్ఘకాలిక జీవనావకాశాలు చాలా తక్కువగా ఉండేవి. అయితే శస్త్రచికిత్సలో నైపుణ్యం, అధిక మోతాదు కీమోథెరపీ విధానాలు మరియు ఆటోలాగస్ స్టెమ్ సెల్ రక్షణలో వచ్చిన పురోగతులు మెరుగైన ఫలితాలకు దారితీసే అవకాశాన్ని చూపుతున్నాయి. రోగి మొదట ముంబైలోని టాటా మెమోరియల్ సెంటర్ లో శస్త్రచికిత్స మరియు తీవ్రమైన కీమోథెరపీ పొందింది. ఆమె ఆంధ్రప్రదేశ్కు చెందినది కావడంతో టాండమ్ ఆటోలాగస్ ట్రాన్స్ప్లాంట్ కోసం విశాఖపట్నంలోని హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ కు రిఫర్ చేయబడింది. అక్కడ 2025 డిసెంబర్ నుండి 2026 జనవరి మధ్య అదనపు కీమోథెరపీ అనంతరం డబుల్ ఆటోలాగస్ ట్రాన్స్ప్లాంట్ విజయవంతంగా నిర్వహించారు. రెండో ట్రాన్స్ప్లాంట్ అనంతరం ఎటువంటి ముఖ్యమైన దుష్ప్రభావాలు లేకుండా ఆమెను నిన్న డిశ్చార్జ్ చేశారు. ఈటిఎంఆర్ అత్యంత దూకుడైన ట్యూమర్ కావడంతో సాధారణ చికిత్సలతో ఫలితాలు నిరాశాజనకంగా ఉంటాయి. అయితే తీవ్రమైన కీమోథెరపీ మరియు టాండమ్ ఆటోలాగస్ ట్రాన్స్ప్లాంట్ నిర్వహించినట్లయితే, 5 సంవత్సరాల జీవన శాతం సుమారు 50--60% వరకు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ విజయానికి మూలకారణం అనుభవజ్ఞులైన ఆంకాలజిస్టులు, అత్యాధునిక హీమటోపాథాలజీ మరియు ట్రాన్స్ఫ్యూషన్ మెడిసిన్ విభాగాలు, ఆంకోనర్సులు, బోన్ మారో ట్రాన్స్ప్లాంట్ యూనిట్లో నిబద్ధతతో పనిచేసే సహాయక సిబ్బంది మరియు రోగి సంరక్షకుల సమన్వయం. చికిత్స సమయంలో తీవ్రమైన దుష్ప్రభావాలను తొందరగా గుర్తించి తక్షణ సహాయక చికిత్స అందించడం ప్రధాన సవాలు. ఈ విజయం వైద్య మరియు సాధారణ పరిపాలనా విభాగాల సహకారం, వసతి సదుపాయాల నిర్వహణ, ఇంపాక్ట్ ఫౌండేషన్, సిటీ ఫండ్స్, సదర్న్ రైల్వే, టీఎంసీ హెచ్బీసీహెచ్ఆర్సి విశాఖపట్నం పేషెంట్ వెల్ఫేర్ ఫండ్స్ అందించిన ఆర్థిక సహాయం మరియు ఏ సి టి ఆర్ ఈ ఓ టిఎంసి బోన్ మారో ట్రాన్స్ప్లాంట్ యూనిట్ అందించిన మార్గదర్శకత్వం వల్లే సాధ్యమైంది. ఇప్పటి వరకు భారతదేశంలో ఈటిఎంఆర్ కు టాండమ్ ట్రాన్స్ప్లాంట్ నిర్వహించినట్లు ఎటువంటి ప్రచురిత నివేదికలు లేవు. అందువల్ల ఇది దేశంలోనే మొదటిసారి జరిగి ఉండే అవకాశం ఉంది. ఇది విశాఖపట్నంలోని హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ సాధించిన ఒక విశిష్ట విజయంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ మరియు పొరుగు రాష్ట్రాల్లో అత్యాధునిక మరియు తీవ్రమైన క్యాన్సర్ చికిత్సలను అందించే సామర్థ్యానికి ఇది నిదర్శనం. "2025 సంవత్సరంలో మాత్రమే 9,000కు పైగా కొత్త క్యాన్సర్ రోగులు మా కేంద్రంలో నమోదు అయ్యి సమగ్ర క్యాన్సర్ చికిత్సల ప్రయోజనం పొందారు. అందులో 30 బోన్ మారో ట్రాన్స్ప్లాంట్లు కూడా ఉన్నాయి. దీని ద్వారా ఈ ప్రాంతానికి చెందిన రోగులు అత్యాధునిక క్యాన్సర్ చికిత్స కోసం ఇతర మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టమవుతోంది," అని విశాఖపట్నం హెచ్బి సిహెచ్ అండ్ ఆర్ సి డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ మహన్ త్ శెట్టి తెలిపారు. పెడియాట్రిక్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ (బిఎంటిసహా), హీమటోపాథాలజీ, ట్రాన్స్ఫ్యూషన్ మెడిసిన్ వంటి ప్రత్యేక విభాగాలతో పాటు 5 పడకల బోన్ మారో ట్రాన్స్ప్లాంట్ యూనిట్ ఇప్పటికే పనిచేస్తోంది. అదనంగా, పిల్లలు మరియు రక్త క్యాన్సర్ల కోసం 200 పడకలతో ప్రత్యేక నూతన భవనం అత్యాధునిక నిర్ధారణ మరియు చికిత్స సదుపాయాలతో నిర్మాణంలో ఉంది. ఇది 2027 నాటికి ప్రారంభం కానుంది.

## గీతం ఆధ్వర్యంలో మెగా బీచ్ క్లినింగ్



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 22 మేజర్ న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఆధివారం స్థానిక రుషికొండ బీచ్ లో మెగా బీచ్ క్లినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం విద్యార్థులతో పాటు నగరంలోని వివిధ పాఠశాలల నుంచి దాదాపు 400 మంది విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి తీర పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హజరై మాట్లాడుతూ తీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. తీర ప్రాంతం కొన్ని ప్రదేశాలలో ప్రమాదాలకు నెలవుగా ఉందని యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు యువతను బానిసలుగా చెయ్యడానికి దుష్టశక్తులు ప్రయత్నిస్తున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గీతం అడ్మిషన్ డైరక్టర్ ఎమ్.జగధీష్, ఆర్.సాయి, శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్.కోఆర్డినేటర్ ఎస్.వి.జి.రెడ్డి, గీతం ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు. బీచ్ క్లినంగ్ కార్యక్రమంలో ఉత్సహంగా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

## వివేకానంద నగర్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**– గ్రామ అధ్యక్షులుగా కాళ్ళ సన్యాసినాయుడు**



**ఆరిలోవ, ఫిబ్రవరి 22, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు వివేకానంద నగర్ స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు గ్రామ ప్రజల సమక్షంలో న్యాయ సలహా మండలి సభ్యులు, గ్రామ ప్రజలు మధ్య నూతన గ్రామ సంఘం అధ్యక్షులు గా కాళ్ళ సన్యాసి నాయుడు ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చోడు గంజి అప్పలనాయుడు , ప్రధాన కార్యదర్శిగా వై మురళి , కోశాధికారిగా కనకల శ్రీనివాసరావు , కన్వీనర్ నరసింహారావు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎం మురళీమోహన్ రావు , మద్దిల రాజశేఖర్, గాడు అప్పలనాయుడు, కముజు సత్యప్రసాద రావు , కనకల జగన్నాథం . ఏ సూరిబాబు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.